నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామక్రిష్ణ సంపుటి: 3 సంచిక: 187 బుధవారం, 30 అక్టోబర్, 2024 పేజీలు - 4 వెల : 3/-







# కేసీఆర్ ఉనికి లేకుండా చేయటమే నా టార్గెట్..



తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఉనికి రాజకీయంగా లేకుండా చేయాలనేది తన అభిమతమని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ నాలుగు గోడల మధ్య పరిమితమయ్యారంటే అది తన వల్లేనని.. కేటీఆర్‌ను బయటకు తీసుకొచ్చి కేసీఆర్‌ను ఫామ్ హౌసుకే పరిమితం చేశానని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. మరో సంవత్సర కాలంలో కేసీఆర్ పేరు కనపడకుండా చేస్తానని తెలిపారు. ఏడాది తరువాత కేసీఆర్ రాజకీయం ముగుస్తుందన్న రేవంత్ రెడ్డి.. తరువాత కేసీఆర్ పేరు కనపడకుండా చేస్తానంటూ చెప్పుకొచ్చారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మరోవైపు.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఇంట్లో పార్టీ వ్యవహారంపై కూడా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. దీపావళి అంటే చిచ్చుబుడ్లు చూస్తామని.. కానీ కేటీఆర్ బావమరిది ఫామ్ హౌస్‌లో సారాబుడ్లు చూస్తున్నామంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దీపావళి పార్టీ అంటే విదేశీ మద్యం, క్యాసినో కాయిన్స్, డ్రగ్స్ ఉంటాయా అంటూ ప్రశ్నించారు. కేటీఆర్, ఆయన బావమరిది పార్టీలు చేసుకోవడానికి ఫామ్ హౌసులు ఉండాలి కానీ.. మూసీ పరిసర ప్రాంత ప్రజలు మాత్రం అక్కడే దుర్భరంగా గడపాలా అంటూ నిలదీశారు రేవంత్ రెడ్డి. మూసీపై అఖిల పక్షానికి సిద్ధమన్న రేవంత్ రెడ్డి.. గండిపేట ఫామ్ హౌసుల్లో బలిసి కొట్టుకుంటున్న వారికి మూసీ ప్రజల కష్టసుఖాలు ఏం తెలుస్తాయంటూ సంచలన కామెంట్లు చేశారు. తాను కోరుకున్నది ప్రజలు తనకు ఇచ్చారు.. వారికేం కావాలో తాను ఇవ్వాలంటూ తెలిపారు. మూసీ పునరుజ్జీవం కోసం లక్షన్నర కోట్లన్నది అబద్ధమని తెలిపారు. మూసీ ప్రజల కష్టసుఖాలు వినేందుకు వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు పాస్ పోర్టు రద్దయిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు ఆయన ఏ దేశంలో ఉన్నా అక్రమ వలసదారుడేనని చెప్పుకొచ్చారు. ట్యాపింగ్ కేసులో శ్రవణ్ రావు బయటకు వచ్చాడని తెలిపిన రేవంత్ రెడ్డి.. త్వరలో ఫోన్ ట్యాపింగ్ కేసు కొలిక్కి వస్తుందని స్పష్టం చేశారు. కాళేశ్వరం కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ ఒప్పందాల్లో అవినీతిపై కమిషన్లు తేల్చిన తర్వాతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాను ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యవస్థలను దుర్వినియోగం చేయనన్నారు. కార్పొరేట్ కంపెనీల నుంచి కేసీఆర్ కుటుంబం డబ్బులు దండుకుందని రేవంత్ రెడ్డి తెలిపారు. అదే కార్పొరేట్లతో తాము స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మిస్తున్నామన్నారు. అదానీతో ఒక్క ఒప్పందమైనా కుదుర్చుకున్నట్టు చూపించాలని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఒప్పందాలు కుదుర్చుకుందో లిస్టు బయటపెడతానన్నారు. 10 నెలల్లో ప్రభుత్వం ఒక్క మేజర్ టెండర్ పిలవలేదన్నారు. భూములు కూడా అమ్మలేదని క్లారిటీ ఇచ్చారు. అయినా.. అవినీతి అంటూ గగ్గోలు పెడుతున్నారని మండిపడ్డారు.

## జె ఎన్ టీ యూ హెచ్ సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు మహిళ జట్టు ఎంపిక



కూకట్ పల్లీ అక్టోబర్ 29(వాస్తవ తెలంగాణ )జె ఎన్ టీ యు హెచ్ యూనివర్సిటీ లో సౌత్ జోన్ లో జరుగబోయే మహిళల కబడ్డీ పోటీలకు ఎంపికను ను యూనివర్సిటీ సెక్రెటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్,మరియు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కబడ్డీ ఎంపిక ప్రక్రియలో ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ అరుణకుమారి డి ఈ ,మరియు చీఫ్ సెలెక్టర్ డాక్టర్ సోమేశ్వర్, హ్యాండ్ బాల్ జాతీయ క్రీడాకారుడు కుమార్ యాదవ్ లు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. ఈ ఎంపికలో లో వివిధ కళాశాల నుండి దాదాపు 90 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు అలాగప్ప యూనివర్సిటీ కరైకుడి చెన్నై లో నవంబర్ 20 నుండి 25 వరకు జరిగే సౌత్ జోన్ పోటీలలో ఆడనున్నారు అని స్పోర్ట్స్ సెక్రటరీ ఎన్ ఎస్ దిలీప్ తెలిపార.

## "సంగారెడ్డి లో గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యమైనట్లు పట్టణ సిఐ భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరణించిన వ్యక్తి వయస్సు 60 నుంచి 65 సంవత్సరాలు ఉంటుందని పేర్కొన్నారు. పట్టణంలో వివిధ వస్తువులు అడుక్కుంటూ ప్రభుత్వ ఆసుపత్రి ముందు రాత్రి సమయంలో నిద్రిస్తున్నట్లు తెలిపారు ఇతని యొక్క అచ్యుత ఎవరికైనా తెలిస్తే. 8712656718 కు ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని సిఐ భాస్కర్ తెలిపారు.

## చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు అదనపు కలెక్టర్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. చదువుకుంటే భవిష్యత్తు ఉజ్వల మోతుందని ఉంటుందని అదనపు కలెక్టర్ మధురి అన్నారు. సంగారెడ్డి లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో మెరుగైన బోధన అందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు మంచి ఉద్యోగాల్లో పనిచేస్తున్నారని ఆమె తెలిపారు. ప్రస్తుత సాఫ్ట్వేర్ యుగంలో ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఆలోచన అవినీతి పెరిగిపోతుందని ఆమె తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎలా మెట్లు ఎక్కాలో ఎలా దిగాలో తెలుసుకోవాలని ఉంటుందని ఆమె తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో ప్రతి ఊర్లో చదువుకుంటున్నటువంటి గ్రామీణ ప్రాంతాల ప్రజల విద్యార్థిని విద్యార్థులు పనిచేసుకుంటూ చదువుకుంటున్నారు అదేవిధంగా వారికి కూడా మంచి మార్కులు వచ్చి మంచి సీట్లు సంపాదిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ అరుణబాయి అధ్యాపకుల పాల్గొన్నారు.

## గురుపాదుక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కే.పి.వివేకానంద గౌడ్.చైర్మెన్ సన్న శ్రీశైలం యాదవ్.



(వాస్తవ తెలంగాణ దినపత్రిక కొంపల్లి అక్టోబర్-30). అధ్యాత్మికతోనే మానసిక ఒత్తిడి.మంచి ప్రవర్తన.సరైన నడవడిక సమకురుతాయని ఎమ్మెల్యే కే.పి.వివేకానంద గౌడ్ అన్నారు.మంగళవారం నాడు కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్సీఎల్ నార్త్ కాలనీలో రాచర్ల రవిచంద్ర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జగద్గురు "శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి గురుపాదుక పూజ" కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై గురుపాదుక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ మంచి గురువు సాంగత్యంతో సరైన నడవడిక, మంచి ప్రవర్తన అలవరుతుందన్నారు. జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి పాదుకల పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు దగ్గరగా ఉంటే మనసిక ఒత్తిళ్ల ప్రశాంతత కలుగుతుందని ప్రతి ఒక్కరూ హిందూ సంప్రదాయాన్ని కాపాడుకోవాలని అన్నారు.యాభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు మనం చేసుకోవడం చాలా ఆనంద దాయాకమని నిర్వాహకులకు సహకరించిన కాలానీ వాసులకు పురోహితులకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవిత-శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు శిరీష-ప్రవీణ్ రావు, సన్న రవి యాదవ్ , నాయకులు నరేందర్ రెడ్డి, వేణు, రాము, జగన్మోహన్ రెడ్డి, రాంరెడ్డి, సంతోష్ రావు, చంద్రశేఖర్, చందర్ రాజు, సోమ శేఖర్, వేణు గౌడ్, శశిధర్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు భక్తులు పెద్ద ఎత్తన పాల్గొన్నారు.



## రీజనల్ స్థాయి పోటీలలో విజయం సాధించాలి

రాష్ట్రస్థాయి హెచ్ఐవి ఎయిడ్స్ క్విజ్ కాంపిటీషన్లో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రభుత్వ పాఠశాల కాజీపేట, తేజస్వి పాఠశాలకు చెందిన విధాత్రి, కలీముల్లా లను మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అభినందించారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా వచ్చిన నగదు బహుమతి రూపాయలు ఐదువేలను ఒక్కొక్కరికి అందజేసి త్వరలో నిర్వహించబోయే రీజనల్ స్థాయి పోటీలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.



## జాతీయ రహదారిపై వాహన తనిఖీలు..


– రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు: ఎస్ఐ సుభాష్ గౌడ్





మనోహరబాద్ : వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిది నవీన్ : రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని అందుకు భిన్నంగా వాహనాలు నడిపిస్తే చర్యలు తప్పవని మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ హెచ్చరించారు, మంగళవారం మనోహరాబాద్ మండల కేంద్రం జాతీయ రహదారిపై బైకులు, కారు లను వాహన తనిఖీ నిర్వహించిన సందర్భంగా ఎస్ఐ సుభాష్ గౌడ్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనలు నడిపిస్తే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు, అంతేకాకుండా మైనర్ లకు వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు చేయడంతో పాటు జరిమానా విధించనున్నట్లు తెలిపారు, ముఖ్యంగా రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని నిబంధనలను కఠిన తరం చేస్తుండగా, తనిఖీలకు ప్రజలు సహకరించి జాగ్రత్తలతో కూడిన ప్రయాణం చేయాలని సూచించారు, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్స్ వాహనాలు నడిపే వ్యక్తులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు,వాహనాల రిజిస్ట్రేషన్ ఆర్ సి,,డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్, వాహనానికి సంబంధించిన పేపర్లు తప్పకుండా వెంట ఉంచుకోవాలని అన్నారు,వాహన దారులు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ఎలాంటి ఇలాంటి ప్రమాదాలు జరగవని, అతివేగంతో వాహనాలు నడపకుండా కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని ఎస్ఐ సుభాష్ గౌడ్ సూచించారు, వాహన తనిఖీలలో ఎస్ఐ సుభాష్ గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే..




తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ తలపెట్టిన సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించేందుకు కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం.. ఇప్పటికే కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై అసెంబ్లీలోనూ ఆమోదం లభించిన విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం (అక్టోబర్ 29న) రోజున సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పేరుతో ఓ ఫామ్‌ను విడుదల చేసింది. ఈ సర్వేలో భాగంగా.. రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు సంబంధించిన.. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులానికి సబంధించిన వివరాలను అధికారులు సేకరించనున్నారు. కుటుంబాల నుంచి అధికారులు సేకరించనున్న వివరాలకు సంబంధించిన ప్రశ్నలను ప్రభుత్వం విడుదల చేసిన ఫామ్‌లో పొందుపరిచారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో రెండు పార్టులుగా కుటుంబాల నుంచి వివరాలు సేకరించనున్నట్టు ఈ ఫామ్ ద్వారా తెలుస్తోంది. పార్టు-1లో.. కుటుంబ యజమానికి సంబంధించిన వివరాలతో పాటు కుటుంబ సభ్యులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు నమోదు చేసుకోనున్నారు. కుటుంబ సభ్యుల పేర్లతో పాటు కుటుంబ యజమానితో ఉన్న రిలేషన్, మతం, కులం, సామాజిక వర్గం, మాతృభాష, ఆధార్ కార్డు వివరాలు సేకరించనున్నారు. వీటితో పాటుగా.. దివ్యాంగులు ఎవరైనా ఉంటే వారికి సంబంధించి సమాచారం, వైవాహిక స్థితి కూడా నమోదు చేసుకోనున్నారు. మరోవైపు.. విద్యాభ్యాసానికి సంబంధించిన వివరాలను కూడా ప్రభుత్వం సేకరించనుంది. ఇందులో ఎలాంటి పాఠశాలలో విద్యను అభ్యసించారు, విద్యార్హతలు, అత్యున్నత విద్య ఏ మాధ్యమంలో చదివారనే వివరాలతో పాటు.. పాఠశాలలో చేరిన నాటికి వయసు, బడి మానేసినట్టయితే అందుకు సంబంధించిన వివరాలను కూడా అధికారులు సేకరించనున్నారు. వీటితో పాటు కుటుంబ సభ్యులకు సంబంధించిన ఉద్యోగ, ఉపాధి వివరాలను కూడా ప్రభుత్వం నమోదు చేసుకోనుంది. ప్రస్తుతం చేస్తున్న పనికి సంబంధించి వివరాలు.. బిజినెస్ అయితే వార్షిక ఆదాయం, రోజువారి వేతన కార్మికులు అయితే ఆ రంగానికి సంబంధించి వివరాలను నమోదు చేసుకోనున్నారు.

# జాతీయ సమైక్యత శిబిరానికి తారా విద్యార్థిని



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఎల్ నికిత జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో హర్యానాలోని జిన్డ్ పట్టణములో, రణబీర్ సింగ్ విశ్వవిద్యాలయంలో నవంబర్ 12వ తారీకు నుండి 18 వ తారీకు వరకు జాతీయ సమైక్యత శిబిరము నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. ఈ శిబిరానికి తెలంగాణ నుండి వెళ్లే ఆరు మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల బృందంలో తార కళాశాలకు చెందిన బీఎస్సీ ద్వితీయ సంవత్సర విద్యార్థి నికిత పాల్గొంటారని తెలిపినారు. ఉస్మానియా విశ్వవిద్యాలయము ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఎంపిక ప్రక్రియలో నృత్యం, ఇతర విభాగాలలో నైపుణ్యాన్ని కనబరిచి తమ విద్యార్థి తెలంగాణ నుండి వెళ్లే ఆరు మందిలో ఒకరు కావడం కళాశాలకే గర్వకారణమని, ఈ జాతీయ శిబిరం విద్యార్థులలో జాతీయ సమైక్యత భావాన్ని, సాంస్కృతిక ఐక్యతను పెంపొందించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపినారు. ఏడు రోజులపాటు ఈ జాతీయ సమైక్యత శిబిరములో జరిగే సంస్కృతిక ఇతర కార్యక్రమాలలో వివిధ రాష్ట్రాల నుండి 200 కు పైగా వాలంటీర్లు పాల్గొంటారని అందులో తెలంగాణ నుండి ఆరు వాలంటీర్లు ఈ జాతీయ శిబిరానికి ఎంపిక కావడం జరిగిందని, తమ కళాశాల నుండి ఎంపికైన నికిత జాతీయ సమైక్యత శిబిరంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమా లలో పాల్గొని తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపినారు. తమ కళాశాల నుండి జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన విద్యార్థినిని కళాశాల అధ్యాపక బృందము తదితరులు అభినందించడం జరిగింది.

# తారా కళాశాలలో వరల్డ్ స్ట్రోక్ డే





సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు జీవశాస్త్ర విభాగము ఆధ్వర్యంలో వరల్డ్ స్ట్రోక్ డే ను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. మారుతున్న జీవన పరిస్థితుల కనుక్కునంగా కాలుష్యం పెరగడం వల్ల గతంతో పోలిస్తే ప్రస్తుతం గుండె జబ్బులు ఎక్కువగా రావడం ప్రధానంగా హార్ట్ స్ట్రోక్ వల్ల మరణాలు అధికంగా జరగడం సాధారణమైపోయిందని తెలిపినారు. ధూమపానం, మద్యపానం వల్ల హార్ట్ స్ట్రోక్ వచ్చే అవకాశాలు అధికమని, యువత వీటికి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపినారు. హార్ట్ స్ట్రోక్ వచ్చినప్పుడు ప్రాథమిక చికిత్స ద్వారా కొంతవరకు దానిని నివారించడానికి అవకాశం ఉంటుందని, అయితే అన్ని సమయాలలో ఇది సాధ్యం కాకపోవచ్చని కావున ధూమపానం, మద్యపానాలకు దూరంగా ఉండి ప్రతిరోజు నడక, వ్యాయామాలను అలవాటుగా మార్చుకుంటే కొంతవరకు ఈ స్ట్రోక్ కు సంబంధించిన వ్యాధుల నుండి బయటపడవచ్చును అని తెలిపినారు. బ్రెయిన్ స్ట్రోక్ , హార్ట్బ్ర్ లపై అవగాహన కల్పించుటకు వరల్డ్ స్ట్రోక్ డే ను నిర్వహించిన జరిగిందని తెలిపినారు. అంతకుముందు స్ట్రోక్ పై అవగాహన కల్పించుటకు జిల్లాస్థాయిలో హెూప్ న్యూరో హాస్పిటల్ వారు నిర్వహించిన అవగాహన ర్యాలీలో తమ వాలంటీర్లు పాల్గొన్నారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ ,ఎన్ఎస్ఎస్ అధికారులు, జీవశాస్త్ర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించిన ఏ ఐ టి యుసి.




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట నవంబర్ 24 న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప కోరారు. మంగళవారం సదాశివపేటలోని సిపిఐ కార్యాలయంలో నవంబర్ 24న సంగారెడ్డిలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం 3వ మహా సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి మండల కార్యదర్శి శంకరప్ప మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వం సంక్షేమ పథకాల అందకపోవడంపై జిల్లా మహాసభల్లో చర్చిస్తామన్నారు. నవంబర్ 24న సంగారెడ్డి లోని టీఎన్జీవో భవన్లో నిర్వహించే మూడవ మహా భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేసేందుకు జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు పెయింటర్లు, ప్లంబర్లు, ఎలక్ట్రిషన్లు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మీ, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు రమేష్ , నాయకులు ముస్తఫా,బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్ ఏరియా ను,రుడా చేయడం హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు సన్మానం



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూన్ ప్రతినిధి రాజు:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రామగుండం కార్పొరేషన్ ఏరియా రుడా చేయడం హర్షం వ్యక్తం చేస్తూ రామగుండం కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి శంకర్ రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది రామగుండం నగరపాలక సంస్థలతో పాటు పెద్దపల్లి మంతిని సుల్తానాబాద్ మున్సిపాలిలో 198 గ్రామంలో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కూడా విలీనం ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 165 జరి అయింది గత ప్రభుత్వం కళ్లు మూసుకొని నిద్రపోయి డబ్బ సంపాదించుకోవడం తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలు నడిపించాలని ఆలోచన కొంచెం కూడా టిఆర్ఎస్ నాయకులకు తెలియదు ఈరోజు కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అందికారం వచ్చిన తర్వాత రామగుండం అభివృద్ధి పథంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ నడుపుతున్నారు కాంగ్రెస్ పార్టీ సమగ్ర అభివృద్ధి సాధించేందుకే దోష పడుతుంది అని తెలిపారు అభివృద్ధి కోసం ఎమ్మెల్యే అభివృద్ధి పనులు చుసి రామగుండం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# టిడిపి సభ్యత్వం తీసుకున్న సీనియర్ కమెడియన్ బాబు మోహన్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. తెలంగాణ సీనియర్ నటుడు బాబు మోహన్ టిడిపి సభ్యత్వం తీసుకున్నారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లో మెంబర్షిప్ తీసుకున్నట్లు తెలిపారు. ఆగస్టులో బాబూమోహన్ చంద్రబాబును కలిసి భావోద్వేగానికి గురయ్యారు బాబు మోహన్ తొలిసారి ఈ 19 98 ఉప ఎన్నికల్లో ఆందోల్ టిడిపి అభ్యర్థిగా గెలిచారు. ఆ తర్వాత 1999 లోను విజయం సాధించి, మంత్రి పదవి కూడా దక్కించుకున్నారు. అనంతరం టిఆర్ఎస్ లో చేరి 2004లో 14 ఎన్నికల్లో గెలిచారు ఆ తర్వాత బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి నుంచి బాబు మోహన్ రాజకీయ రాంగా ప్రవేశానికి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం టిడిపిలో సభ్యత్వం తీసుకున్న తర్వాత మళ్లీ రాజకీయ ఎర్రగ్రేటం చేస్తున్నానని ఆయన తెలిపారు. బిజెపి తీర్థం పుచ్చుకున్న తర్వాత ఆయనకు టికెట్ లేకుండా చేశారని ఆయన ఎదవ చేశారు. ప్రస్తుత తరుణంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న సీనియర్ కమెడియన్ బాబుమోహన్ ప్రయాణం ఎటువైపు అని ప్రశ్నార్థకంగా మిగిలిందని తెలుసుకోవచ్చు.

# పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి అక్టోబర్ 29 పదవి విరమణ పొందిన జడ్.పి.హెచ్.ఎస్ శివ్వంపేట్ ఫిజిక్స్ ఉపాధ్యాయుడు విజయ్ సింగ్ కు ఉపాధ్యాయ బృందం ఘనంగా వీడ్కోలు తెలిపారు సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలోని శివంపేట్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యాయుడు విజయ్ సింగ్ పదవి విరమణ పొందిన నేపథ్యంలో వారికి మంగళవారం పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి తోటి ఉపాధ్యాయులు ఘనంగా శాలువాతో సత్కరించారు అనంతరం ప్రధాన ఉపాధ్యాయులు మల్లేశం మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని, తెలిపారు పదవి విరమణ పొందిన విజయ్ సింగ్ కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడు పదవి విరమణ పొంది వెళ్లడం బాధగా ఉన్నప్పటికీ ఉద్యోగ నిర్వహణలో తప్పదని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డిలో సిఐటియు నిరసన ర్యాలీ.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. కు బాబాయ్ అమెరికా సామ్రాజ్యవాద నిర్బంధానికి నిరసనగా సంగారెడ్డి జిల్లాలోని సుందరయ్య భవన్ నుంచి కొత్త బస్టాండ్ వరకు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు మాట్లాడుతూ, అమెరికా నిరంకుశ తత్వాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని అమెరికాలో ఇప్పటివరకు నిరంకుశ తత్వం పోలేదని ఆయన తెలిపారు భారత పౌరులు అందరూ ఈ యొక్క నిరంకుశ తత్వానికి వ్యతిరేకంగా ఉండాలని ఆయన తెలిపారు. ఏ దేశమైనా క్యూబాయినా అమెరికా అయినా సామ్రాజ్యవాద నిర్బంధానికి కట్టుబడి ఉండాలని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన ర్యాలీలు చేయడం సమంజసమని ఆయన తెలిపాడు అమెరికాలాంటి నిరంకుశ తత్వం ఉన్నటువంటి దేశాలను పక్కనపెట్టి ఇండియాలాంటి మంచి దేశాలను ఎన్నుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మల్లేశం, కార్యదర్శి సాయిలు, కోశాధికారి రాజయ్య పలువురు సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు నిర్వహించిన మున్సిపల్ అధ్యక్షుడు బీర్ల సురేష్



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి పట్టణ పరిధిలోని సింగాపురం లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బిజెపి సభ్యత్వ నమోదు సంస్థాగత పర్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, మున్సిపల్ సభ్యత్వ నమోదు ఇంచార్జ్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ మధుమోహన్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాజ్ కుమార్, దయాకర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు వెంకటరెడ్డి, శ్రీశైలం, శ్రీకాంత్ రెడ్డి, మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 10 10 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సంగారెడ్డి మ్మెల్యే చింత ప్రభాకర్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లాలో కొండాపూర్ మండలం కంది మండలాలకు కలిసి 34 మంది లబ్ధిదారులకు 10.10 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మంగళవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం నేరుగా క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ బ్రోకర్లను అనుసరించకుండా సంగారెడ్డి లోని సీఎం క్యాంప్ ఆఫీస్ లో దరఖాస్తు చేసుకోవాలని ఇలాంటి రూపంలో చెల్లించకుండా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వస్తాయని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో బ్రోకర్ ఇజం ఉండేదని ఇప్పుడు ఎలాంటి బ్రోకరిజం లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సి డి సి మాజీ చైర్మన్ బుచ్చిరెడ్డి నాయకులు మిట్టల్ పాండురంగం పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో వరల్డ్ స్ట్రోక్ దినోత్సవం సందర్భంగా త్రీ కే రన్ నిర్వహించారు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సంగారెడ్డి పట్టణంలో వరల్డ్ స్ట్రోక్ దినోత్సవం సందర్భంగా పొగాకు నియంత్రణపై అదనపు ఎస్పీ సంజీవరావు ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకరం నిర్వహించారు సంగారెడ్డి పట్టణంలోని చౌరస్తాలో ఉన్నటువంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఐబి గెస్ట్ హౌస్ నుంచి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు యువకులు, విద్యార్థులు రాయలసీ చేపట్టారు. అనంతరం పొగాకు ఉత్పత్తుల నివారణకు వాడకంతో జరిగే అనర్థాలపై నియంత్రణ జిల్లా సూపర్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి అవగాహన చేశారు. వాక్కు సిగరెట్లకు మొద్దు పానీయాలకు యువకులు దూరంగా ఉండాలని ఆయన ప్రతిజ్ఞ చేయించారు. వరల్డ్ స్ట్రోక్ దినోత్సవం పురస్కరించుకొని ఆరోగ్య సమస్యలు రాకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు తర్వాత వచ్చిన తర్వాత మన ఆరోగ్యం ఇలాంటి మార్పు చేసుకోవాలి ఎవరు ఆరోగ్యం వారు మంచిగా చూసుకోవాలని ఆయన తెలిపారు. కొన్ని రోజులు బాగుంది కొన్ని రోజుల్లో అటు ఇటు అనర్థాలకు తిరిగి చెడు రోగాలు తెచ్చుకోదని ఆయన వివరించారు. మనుషుల్లో ఏ కల్మషం లేని వారు మన ముందు అయినా వెనుకైనా ఒకేలా మాట్లాడుతారు కల్మషం ఉన్నవారు ఇంకోరకంగా మాట్లాడతారని ఆయన తెలిపారు. ప్రతిరోజు ఉదయం పూట ఒక అరగంటసేపు వ్యాయామం గాని యోగ గాని వాకింగ్ గాని చేసుకున్నట్లయితే మన జీవితానికి మనమే మేలు చేసుకున్న వాళ్ళం అవుతామని ఆయన తెలిపారు. పొగాకు గంజాయి లాంటి పదార్థాలను వాడకుండా ఉంటే మనుషులకు ఏ స్ట్రోక్ రాకుండా ఉంటుందని ఆయన తెలిపారు. ఓపునూరు సర్జన్ టి కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజలు ఎక్కడ దూరంగా వెళ్లకుండా సంగారెడ్డి పట్టణంలోని అత్తారినిక చికిత్సలతో సదుపాయాలను చేశామని ఆయన తెలిపారు. హైదరాబాద్ గాని వీర పట్టణాలకు వెళ్తే ఎక్కువ ఛార్జి వేస్తారని మన సంగారెడ్డి ప్రాంతంలో మన సంగారెడ్డి ప్రజలకు నేను సేవ చేయాలని దృక్పాదంతో సంగారెడ్డిలో ఓపునూరు హాస్పిటల్స్ స్థాపించానని ఆయన తెలిపారు. ఇక్కడ వచ్చినటువంటి ప్రతి పేదవాళ్లకు బాగు చేసి పంపించామని ఎంత పెద్ద స్ట్రోక్ గాని పెరాలసిస్ గాని ఇతర రోగాలు ఏవి ఉన్న అయినంతవరకు మేము కష్టపడి వారికి సదుపాయాలు చేస్తూ వారి రోగాలను నయం చేస్తూ ఇంటికి పంపించామని వారు తెలిపారు.

ప్రతి సంవత్సరం చేస్తున్నటువంటి ఈ యొక్క ర్యాలీకి తారా డిగ్రీ కళాశాల విద్యార్థులు గాని బయట నుంచి వచ్చిన ప్రజానీకానికి గాని అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం నుంచి ఇంచుమించు ఎనిమిదిన్నర వరకు ఎస్పీ రూపేష్ పోలీస్ అధికారులను వెంబడించి మాకు సహకరించినందుకు వారికి శుభాభివందనాలు తెలుపుతున్నామని ఆయన తెలిపారు.

# విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా దూరంగా ఉండాలి ఎస్పీ రూపేష్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ సంగారెడ్డి మెడికల్ కళాశాలలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఎవరైనా ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్టల్లో అయినా కళాశాలలో అయినా ఎక్కడైనా ర్యాగింగ్ అనే పదం వినబడితే వాళ్లకు కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు అంటే సిగరెట్ గాని గంజాయి గాని మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. మంచి మెడికల్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు మంచి మేధస్సుతో మంచి అవగాహనతో చదువుకొని ముందడుగు వేయాలని ఆయన సూచించారు. లేనిపోని చెడు అలవాట్లకు బానిసలై బ్రతుకులను ఆగం చేసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి గానీ మత్తు పదార్థాలు గానీ సరఫరా చేస్తే మా యొక్క ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. 871 265677 7 ఈ యొక్క నంబర్కు సమాచారం అందించాలని సూచించారు

ఈ సమావేశంలో అధికారులు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలల ఆధ్వర్యంలో ఆటల పోటీలు



కూకట్ పల్లి, అక్టోబర్ 29 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ జోన్ నారాయణ పాఠశాలలో యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కే.పీ, లింగంపల్లి, బీరంగూడ, కె.పి, మదీనగూడ, ఎన్.పీ.ఎస్, ఈ.వి.ఎన్ శాఖలు పాల్గొన్నాయి. ఆట పోటీలలో విద్యార్థులు పోటీపడి వివిధ రకాల ఆట పోటీలలో వారి నైపుణ్యాన్ని ప్రదర్శించి బహుమతులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నారాయణ విద్యాసంస్థల కూకట్పల్లి జోన్ ఏ.జీ.ఎం వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండేలా తమ పాఠశాలలు తీర్చిదిద్దుతాయని, భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని దానికి తగిన విధంగానే కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డీ.జీ.ఎం గోపాల్ రెడ్డి, ఆర్.ఐ లు, ప్రిన్సిపల్స్, వైస్ ప్రిన్సిపల్స్ ఏ.వో లు, పి.ఈ.టి లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కుటుంబ పార్టీ జరిగి ఉంటే డ్రగ్స్ టెస్ట్ లో పాజిటివ్ ఎందుకు వస్తుంది

– అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




కూకట్ పల్లీ అక్టోబర్ 29(వాస్తవ తెలంగాణ ) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రగ్స్ ని నియంత్రిస్తుంది డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే భాద్యత ప్రజా ప్రభుత్వానిది – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. జన్వాడ ఫామ్ హౌస్ రెయిడ్ పై మాజీ ఐటీశాఖ మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, లింగం యాదవ్, గజ్జి భాస్కర్. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కెటిఆర్ మీ ఎమ్మెల్యేలేమో జన్వాడ ఫార్మ్ హౌస్ లో దీపావళి పండుగ జరిగితే రెయిడ్ చేసారని ధర్నా చేసారు. మీరేమో గృహ ప్రవేశం జరిగిందన్నారు. ఈ రెండింటిలో ఏది నిజం అని ప్రశ్నించారు. ఫ్యామిలీ పార్టీలో కేసినో కాయిన్స్ ఉండొచ్చా, డ్రగ్స్ వాడొచ్చా అని ప్రశ్నించారు. గతంలో ఇదే డ్రగ్స్ ఆరోపణ మీద ఈ రాష్ట్రాన్ని, ఈ హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ మాఫియా పట్టి పీడిస్తోందని డ్రగ్స్ మాఫియాతో కుమ్మకై అప్పుడొక విచారణ కమిటీ వేసి అనేక మంది సినీ తారల్ని, సినిమా హీరోలని బెదిరించి ఆ కమిటీ రిపోర్ట్స్ రాకుండా చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. కుటుంబ పార్టీ జరిగి ఉంటే డ్రగ్స్ టెస్ట్ లో పాజిటివ్ ఎందుకు వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రగ్స్ ని నియంత్రిస్తుంటే కెటిఆర్ అండ్ టీం దారుణాలకు పాల్పడుతుందని ఆరోపించారు. తెలంగాణను డ్రగ్స్ స్టేట్ గా చేసేందుకు బిఆర్ఎస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. ఫార్మ్ హౌస్ రెయిడ్ లో దొరికిన కెటిఆర్ బావమరిదిని, ఇతర వ్యక్తులను ఎంక్వయిరీ చేయాలనీ కోరారు. తాగి దొరికిన కేసులో బుకాయించి కెటిఆర్ ఫార్మ్ హౌస్ లో అసాంఘిక కార్యక్రమాలు జరగడం చూసి తెలంగాణ సమాజం సిగ్గుపడుతోందని అన్నారు. నిన్న కూకట్ పల్లి ఎమ్మెల్యేగారు పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్నికలకు సిద్ధం కండి అన్నారు. ఆ మాట అనే నైతికత మీకుందా ఆ మాట మీ నోట ఎలా వచ్చింది గతంలో ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీలోకి వెళ్ళినపుడు మీరు రాజీనామా చేసారా అని ప్రశ్నించారు.

ఈ రాష్ట్రంలో ఎమ్మెల్యేల్ని పార్టీలు మార్పించిన ఘనత మీది కాదా అని అన్నారు.



ఈ రోజు హన్మకొండ జిల్లా కేంద్రంలోని హంటర్ రోడ్డు లోని మిరమిడ్ ధ్యాన మందిరం లో సేవాలాల్ సేన మీదటి విడత ప్రజా రగ్ జొల్ యాత్ర సన్నాహక సమావేశం సేవాలాల్ సేన హన్మకొండ మరియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు కునుసోత్ మురళి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా సేవాలాల్ సేన యావస్థాపక ప్రణాళిక త్రి సభ్య కమిటీ చైర్మన్ ధారవత్ ప్రేమ్ చంద్ నాయక్ గారు ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు, ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు అంగోత్ రాంబాబు నాయక్ మాట్లాడుతూ బంజారా సంస్కృతి సంప్రదాయలను రక్షిచ0లని జనాభా దామాషా ప్రకారం రావాల్సిన హక్కులను సాధించాలని చెప్పారు, అనంతరం కాకతీయ యూనివర్సిటీ నుంచి సేవాలాల్ విద్యార్థి విభాగం నుంచి వంకుడొత్ అశోక్ నాయక్ అధ్యక్షుడు గా నియమించారు, అలాగే సేవాలాల్ సేన హసన్ పర్తి మండల అధ్యక్షుడు గా భూక్యా రాజు నాయక్ ని నియమించరు, ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షుడు భూక్య చిన్న బాబు నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి మరియు జనగామ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్, సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షుడు %బ్రా% నాయక్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్ రైతు సేన రాష్ట్ర అధ్యక్షుడు భద్రు నాయక్, నాయక్ , మహిళ సేన రాష్ట్ర అధ్యక్షురాలు పద్మ భాయ్ మరియు సేవాలాల్ సేన వివిధ జిల్లాల నాయకులు మరియు కార్యదర్శి లు భూక్య రామకృష్ణ మరియు నవీన్ నాయక్, రాజు నాయక్, రాజకుమార్,అఖిల్ నాయక్, ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నియామకం.

**– ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన భారత ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ.**

**–ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ చైర్మన్ సిఆర్ పాటిల్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**





Government of India
Ministry of Parliamentary Affairs

G-62, Sansad Bhavan,
New Delhi-110001

Dated : 21st October, 2024

NOTIFICATION

F.No. 7/1/2024-Comm. Government of India have constituted the Consultative Committee for the Ministry of Jal Shakti. The composition of Committee will be as under:-

13. | Shri Putta Mahesh Kumar

ఢిల్లీ/ ఏలూరు, అక్టోబరు 26: కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు భారత ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పరిధిలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి మరియు గ్రామాల్లో, పట్టణాల్లో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా నిధులు రాబట్టేందుకు శక్తి వంచన లేకుండా తనవంతుగా కృషి చేస్తానని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తనను సభ్యుడిగా నియమించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ చైర్మన్ సిఆర్ పాటిల్, సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటికే ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఇంధనం మరియు సహజవాయువు స్టాండింగ్ కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తుండగా, తాజాగా కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఎంపీ మహేష్ కుమార్ ను నియమించడం పట్ల ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టిడిపి సభ్యత్వంతో ప్రతి ఒక్కరికీ కొండంత అండ

**– టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**



తూర్పుగోదావరి జిల్లా గోకవరం అక్టోబర్ ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వం నమోదు చేసుకోవాలని తద్వారా కుటుంబానికి అండగా ఉంటుందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. గోకవరం మండలంలో తంటి కొండ, గాదె లపాలెం, ఇటుకాయలపల్లి కృష్ణుని పాలెం గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. తంటికొండ గౌరీదేవి ఫంక్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జ్యోతుల నవీన్ ప్రారంభించారు. ముందుగా వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి బత్తుల సత్తిబాబు కు మొదటి సభ్యత్వం అందించారు.. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎవరికైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి అండగా చంద్రన్న బీమా ఐదు లక్షలు సభ్యత్వం తీసుకున్న వారికి రెండు లక్షలు అందించే వారిని వైసీపీ ప్రభుత్వంలో ఎవరికీ బీమా సౌకర్యం కల్పించలేదని మళ్లీ మన ప్రభుత్వంలో టిడిపి సభ్యత్వం తీసుకున్న వారికి 5 లక్షల రూపాయలు బీమా సౌకర్యం కల్పిస్తుందని చంద్రన్న బీమా కూడా తొందరలోనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ అందిస్తున్న పెళ్ళికానుక కు గ్రామాల్లో అందరూ సహకరించి నీమా నియమాలు అందరికీ తెలియజేయాలని ఎమ్మెల్సీ ఎన్నికలకు అభ్యర్థిని ప్రకటించడంలో జ్యోతుల నెహ్రూ కీలకపాత్ర పోషించారని మనందరం కష్టపడి పట్టబద్దుల ఓట్లు నమోదు చేయించి అభ్యర్థి రాజశేఖర్ గెలుపుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, కన్నబాబు, భరత్ బాబు, మంగ రౌతు రామకృష్ణ, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, జనపరెడ్డి బాబు, బదిరెడ్డి అచ్చన్న దొర, పాలూరి బోస్ బాబు, అనుకూల శ్రీకాంత్, అడబాల వెంకటేశ్వరరావు, నీలం శ్రీను, బదిరెడ్డి బాబి, దాసరి సీతారామకృష్ణ, పెద్దాడ వెంకన్న దొర, గునిపే భరత్, బదిరెడ్డి నాగ సూర్య సత్యనారాయణ, నాగం వెంకటపతి, మలిరెడ్డి సిరి, గెడ్డం బాబు, బీసెట్టి వెంకన్న, వెలిశెట్టి వెంకన్న దొర, సాలాపు నలమహారాజు, గల్లా రాము, మండిగ గంగాధర్, బదిరెడ్డి రవి, కొంగరపురాజు ,చింతల నాగేశ్వరరావు, గండిపూడి శ్రీధర్, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## లోపల యవ్వారం వేరే, ఎంతకు తెగించార్రా..!

గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాపై తెలంగాణ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా తెలంగాణను మార్చేందుకు రేవంత్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల సరఫరాను అడ్డుకునేందుకు ప్రత్యేక పోలీస్ టీంలను ఏర్పాటు చేశారు. ఈ స్పెషల్ టీంలు పక్కా నిఘా ఉంచి డ్రగ్ సరఫరా చేసే ముఠాలను పట్టుకుంటన్నాయి. అయినా డ్రగ్స్, గంజాయి చాప కింద నీరులా తెలంగాణలో విస్తరిస్తూనే ఉంది. ప్రతి నిత్యం ఎక్కడో ఓ చోట గంజాయి పట్టుబడుతూనే ఉంది. తాజాగా పైకి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడుపుతూ లోపల గంజాయి విక్రయిస్తున్న ఓ కేటుగాడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ముసుగులో గంజాయి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. వివరాల్లోకి వెళితే.. ఒడిశాలోని మల్కాన్గిరి ప్రాంతానికి చెందిన కిషోర్ దాస్ ఉపాధి నిమిత్తం హైదరాబాద్ వచ్చాడు. రామచంద్రాపురంలో ఫాస్ట్ఫుడ్ సెంటర్ నిర్వహిస్తూ ఉపాధి పొందుతున్నాడు. అయితే తక్కువ టైంలోనే ఈజీగా మనీ సంపాదించేందుకు గాను గంజాయి విక్రయించాలని నిర్ణయం తీసుకున్నాడు. ఒడిశా నుంచి గంజాయి తీసుకొచ్చి ఇక్కడ కస్టమర్లకు విక్రయిస్తున్నాడు. ఈ మేరకు పక్కా నిఘా ఉంచిన ఎక్సైజ్ పోలీసులు.. కిషోర్ దాస్‌ను అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి 6.715 కేజీల గంజాయి, రూ.7 వేల నగదు సీజ్ చేశారు.

## సేల్స్‌లో బడ్జెట్ బైక్స్ సరికొత్త రికార్డు..



హీరో స్ప్లెండర్ బైక్ కు వినియోగదారుల ఆదరణ లభించింది. సెప్టెంబర్ లో 26,318 యూనిట్లను ఆ కంపెనీ విక్రయించింది. గతంలో పోల్చితే 3.16 శాతం పెరిగింది.హీరో స్ప్లెండర్ 125 సీసీ బైక్ ధర రూ.75,441 నుంచి రూ.78,286 వరకూ ఉంది. హీరో ఎక్స్ ట్రీమ్ 125 బైక్ రూ.95 వేల నుంచి రూ.99,500 ధరలో అందుబాటులో ఉంది. సెప్టెంబర్ లో 37,520 ఎక్స్ ట్రీమ్ బైక్ యూనిట్లను కంపెనీ విక్రయించింది. అమ్మకాలలో హీరో ఎక్స్ ట్రీమ్ 125 బైక్ నాలుగో స్థానంలో నిలిచింది. హొండా కంపెనీ నుంచి విడుదలైన ఎస్పీ 125/ షైన్ 125 సీసీ మోటారు సైకిళ్లు సెప్టెంబర్ లో జరిగిన అమ్మకాలలో అగ్రస్థానంలో నిలిచాయి. హొండా ఎస్పీ, షైన్ మ్మోటారు సైకిళ్ల యూనిట్లను ఆ కంపెనీ 1,53,476 విక్రయించింది. గతేడాదిలో పోల్చితే దాదాపు 13.40 శాతం ఎక్కువ. హొండా షైన్ రూ.81,251 నుంచి రూ.85,251 ధరకు, హొండ్ ఎస్పీ రూ.87,468 నుంచి రూ.91,468 ధరకు అందుబాటులో ఉన్నాయి.అమ్మకాలలో రెండో స్థానంలో బజాజ్ కంపెనీ బైక్ లు నిలిచాయి. పల్సర్ 125/ ఎన్ఎస్ 125 బైక్ ల అమ్మకాలు జోరుగా సాగాయి. ఆ కంపెనీ సెప్టెంబర్ నెలలో 67,256 యూనిట్లను విక్రయించింది. బజాజ్ పల్సర్ 125 రూ.92,883, ఎన్ ఎస్ 125 బైక్ రూ.1.01 లక్షలకు అందుబాటులో ఉంది. టీవీఎస్ నుంచి విడుదలైన రైడర్ బైక్ అమ్మకాలలో మూడో స్థానం సాధించింది. టీవీఎస్ రైడర్ కు చెందిన 43,274 యూనిట్లను ఆ కంపెనీ విక్రయించింది. ఈ మోటారు సైకిల్ రూ.84,869 నుంచి రూ.1.04 లక్షల ధరలో అందుబాటులో ఉంది. అయితే గతేడాది 48,753 రైడర్ బైక్ అమ్ముడయ్యాయి. వాటితో పోల్చితే ఈ సారి తగ్గుముఖం పట్టినట్టే.

## కొత్త శిఖరాలకు భారత విమానయాన రంగం!



దేశంలోని విమానాశ్రయ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతోపాటు ఉద్యోగాల కల్పనను పెంచడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో 50 అదనపు విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు గురువారం (అక్టోబర్ 24) ప్రకటించారు. వచ్చే ఐదేళ్లలో 50 కొత్త విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పిస్తోందని చెప్పారు. రానున్న 20 ఏళ్లలో ఈ సంఖ్య 200 అదనపు విమానాశ్రయాలకు పెరుగుతుందని అంచనా వేశారు.రాబోయే కాలంలో 50 అదనపు విమానాశ్రయాలను నిర్మించాలని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు. విమానాశ్రయ కనెక్టివిటీని మెరుగుపరచడంతో పాటు, ఈ నిర్ణయం ఉపాధి కల్పనను కూడా పెంచుతుందన్నారు.

గత దశాబ్ద కాలంలో భారతదేశంలో విమానాశ్రయాల సంఖ్య రెండింతలు పెరిగి 157కు చేరుకుందన్నారు, రానున్న 20 ఏళ్లలో మరో 200 విమానాశ్రయాలను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. న్యూఢిల్లీలో ఎయిర్‌బస్ ఇండియా మరియు సౌత్ ఏషియా హెడ్‌క్వార్టర్స్, ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించిన సందర్భంగా నాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు. విమానాశ్రయ పర్యావరణ వ్యవస్థను విస్తరించడం ప్రాముఖ్యతను ఆయన గుర్తు చేశారు.

ఇది ఉద్యోగ అవకాశాలు, వాణిజ్య వృద్ధి రెండింటినీ ప్రేరేపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. సివిల్ ఏవియేషన్ సెక్రటరీ వుమ్లున్‌మాంగ్ వుల్నామ్ కూడా విమాన ప్రయాణంలో గణనీయమైన పెరుగుదల నమోదు అయ్యిందన్నారు. గత ఏడాది నమోదైన ప్రస్తుత 220 మిలియన్ల నుండి వచ్చే ఐదేళ్లలో ప్రయాణీకుల రద్దీ రెట్టింపు అవుతుందని పేర్కొన్నారు.

## క్రిప్టోలతో ఆర్థిక స్థిరత్వానికి పెను ముప్పు



క్రిప్టో కరెన్సీపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగవర్నర్ శక్తికాంత దాస్ ఆందోళన వ్యక్తంచేశారు. క్రిప్టోలతో ఆర్థిక స్థిరత్వానికి పెను ముప్పు ఉందన్నారు. ‘పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్’ థింక్ ట్యాంక్‌కు హాజరైన ఆయన క్రిప్టోల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. క్రిప్టోలతో ద్రవ్య లభ్యత, ఆర్థిక స్థిరత్వానికి భారీ ప్రమాదం పొంచిఉందని దాస్ అన్నారు. దీనికారణంగా ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య సరఫరాపై కేంద్ర బ్యాంక్ నియంత్రణ కోల్పోయే అవకాశం ఉందన్నారు. క్రిప్టోలు ఆర్థిక వ్యవస్థపై ఆధిపత్యాన్ని చెలాయించకూడదని తాను అభిప్రాయపడుతున్నట్లు చెప్పారు. అందుకే క్రిప్టోను ప్రమాదకరంగా భావిస్తున్నట్లు ఆయన వివరించారు. క్రిప్టోతో కలిగే భారీ నష్టాలను దృష్టిలోఉంచుకొని ఈ సమస్యపై అంతర్జాతీయ అవగాహన ఉండాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంక్‌లకు ఇది ప్రధాన ఆందోళన అని దాస్ తెలిపారు. క్రిప్టో కరెన్సీల గురించి ప్రశ్నల్ని లేవనెత్తిన మొదటి దేశం భారత్ అని దాస్ పేర్కొన్నారు. భారత్ అధ్యక్షతన జరిగిన జీ20 శిఖరాగ్ర సదస్సులో క్రిప్టోపై ఎలా వ్యవహరించాలనే అంశంపై అంతర్జాతీయ అవగాహనను పెంపొందించేందుకు ఒప్పందం జరిగిందని గుర్తుకుతెచ్చారు. క్రిప్టోపై ఆందోళన వ్యక్తంచేసిన మొదటి సెంట్రల్ బ్యాంకుల్లో తమ బ్యాంకు కూడా ఒకటన్నారు. “ఆర్థికవ్యవస్థలో క్రిప్టో ఆధిపత్యం చెలాయిస్తే సెంట్రల్ బ్యాంక్ ద్రవ్య వ్యవస్థపై నియంత్రణ కోల్పోతుంది. ఇది ద్రవ్య వ్యవస్థలో అస్థిరతకు దారితీస్తుంది. అంతేకాదు ఆర్థికరంగంపై ప్రభావం చూపుతుంది” అని ఆయన అన్నారు. అందుకే ఈవిషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

# ఎస్బిఐ పాలసీ చెక్కు అందజేత



దౌల్తాబాద్ మండలం దేవర్ పసల్వాద్ గ్రామానికి చెందిన కస్టమర్ తిరుపతి మద్దూరు మండలం మోమినాపూర్ సీఎస్పీ సెంటర్లో ఎస్బిఐ అకౌంట్ కలిగి ఉన్నాడు. ఇతడు కొద్ది రోజుల క్రితం అనారోగ్యం కారణంగా సాధారణ మృతి చెందాడు. ఇతడు 436/- రూపాయలతో %ూవీజీజీదీ% (ప్రధాన్ మంత్రి జీవనా జ్యోతి భీమా యోజన ) వార్షిక భీమా తీసుకోవటం వల్ల మృతుడి తమ్ముడు కృష్ణ నామినీగా ఉన్నందున ఎస్బిఐ మద్దూర్ బ్రాంచ్ మేనేజర్ నవీన్ కుమార్ 200000/- రూపాయల చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతా ఉన్న ప్రతి ఒక్క ఖాతాదారుడు సంవత్సరానికి 436/- రూపాయలు %ూవీజీజీదీ% (ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన ఇన్సూరెన్సు) తీసుకుంటే సాధారణంగా మరణిస్తే 200000/- రూపాయలు. అలాగే సంవత్సరానికి 20/- రూపాయలతొ %ూమీదీ% (ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ఇన్సూరెన్సు) చేసుకోగా ప్రమాదంలో మరణిస్తే 200000/-, అలాగే రూపే ఏటీఎం కార్డ్ ఉండి లాస్ట్ 45 డేస్ లో లావాదేవీలు జరిపి ఉండి ఆక్సిడెంటల్ గా మరణిస్తే వారికి 200000/- రూపాయలు మొత్తంగా 600000/- నామినీకి వర్తిస్తాయి అని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ నవీన్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ నగేందర్ నాయక్ అలాగే బ్యాంకు స్టాఫ్ మరియు మోమినాపూర్ సీఎస్పీ సెంటర్ నిర్వాహకుడు ఎస్ వెంకటేష్ పాల్గొన్నారు.

అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం యాడికి సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో గురువారం నాడు స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి విజయలక్ష్మి గారు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు అలాగే రిజిస్ట్రేషన్ రికార్డులను తనిఖీ చేశారు అలాగే మార్కెట్ వాల్యూ డివిజన్ శ్రీ హోల్డ మార్కెట్ వాల్యూ తదితర విషయాల గురించి యాడికి సబ్ రిజిస్టర్ సాదిక్ వలి తదితరులు విషయాలను తెలుసుకున్నారు

# హనుమకొండ జిల్లా ౨౯ జీవో తో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం..!!వెంటనే రద్దు చేయాలి



లంబడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ లావుడియా రాజు నాయక్ బానోతు రవీందర్ నాయక్ మోహన్ నాయక్ తిరుపతి సుమన్జీవో 29 తో ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం అని డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 29 వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, ఈబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని లావుడియా రాజు నాయక్ మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు టాప్ మార్కులు వచ్చినా జనరల్‌గా కాకుండా, రిజర్వేషన్‌గా పరిగణించడం వల్ల మరో రిజర్వ్డ్ అభ్యర్థికి అవకాశం లేకుండా పోతోందని స్పష్టం చేశారు. యూపీఎస్సీ అమలు చేస్తున్నా.. ఆ విధానాన్ని టీజీపీఎస్సీ ఎందుకు అమ లు చేయడం లేదని నిలదీశారు. గత ప్రభుత్వం ఉ న్నప్పుడు జీవో 55 ప్రకారం అన్నివర్గాల నిరుద్యోగులు, విద్యార్థులకు న్యాయం చేశారని పేర్కొన్నా రు. "రాహుల్ గాంధీ గారు రాజ్యాంగ పరిరక్షణ కోసం రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని సదస్సులు నిర్వహిస్తుంటే.. తెలంగాణలో రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆ వర్గానికి ప్రతినిధిగా ఉండి మౌనం వహిస్తున్నారు. దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు బలహీన వర్గాల హక్కులను కాపాడాలి. విద్యార్థులు, నిరుద్యోగుల ఆర్తనాదాలతో అశోక్‌నగర్ ప్రాంతం మార్మోగుతోంది. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని, రిజర్వేషన్లు అమలు చేయాలని విద్యార్థులు రోడ్డెక్కితే వారిని కొడుతున్నారు. ఆడపిల్లల్ని కూడా అర్ధరాత్రి పోలీసు స్టేషన్లలో పెడుతున్నారు. వారేమైనా టెర్రరిస్టులు, హంతకులు, గూండాలా? లాఠీలు, అవి అణచేయవు. ఉద్యమం మరింత ఉధృతం అవుతుంది. కోదండరాం గారు ఎందుకు మౌనంగా ఉంటున్నారు? జీవో 29 రద్దు చేసి గ్రూప్స్ అభ్యర్థులకు విద్యార్థుల నాయ్యం చేయాలి, విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దు. రాజకీయాలు పక్కనబెట్టి విద్యార్థుల సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాలని. లంబాడి లైవ్ ఐక్యవేదిక స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాణోత్ రవీందర్ మోహన్ నాయక్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ లావుడియా రాజు నాయక్ రాష్ట్ర ప్రభుత్వం ని డిమాండ్ చేశారు.

# పోలీసుల అమరుల త్యాగాలు స్ఫూర్తివంతం

**– కోరుట్ల పోలీసు స్టేషన్ ఓపెన్ హౌస్ కార్యక్రమం**









కోరుట్ల , పోలీస్ అమరవీరుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున కేరళ హై స్కూల్ విద్యార్థులకు విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం అను అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు కోరుట్ల ఎస్ఐ ఎస్ శ్రీ కాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కోరుట్ల పోలీసు స్టేషన్ లో కేరళ హై స్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా పోలీస్ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల యొక్క త్యాగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నిర్వహించే విధులు, వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన ఎస్ఐ ఎస్ శ్రీ కాంత్ అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్ భౌగోళిక మ్యాప్, వైర్లెస్ సెట్, కేసు డైరీలు తదితర వంటి వాటిపై అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థుల నడవడిక విద్యార్థి దశలో విద్యార్థులు ఏ విధంగా ఉండాలి, చెడు వైపు వెళ్లకుండా బాగా చదువుకొని మంచి మార్గంలో వెళ్లడం వల్ల ఎటువంటి ఫలితాలు ఉంటాయని విద్యార్థులకు తెలియజేశారు. వారం రోజులు పాటు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు జిల్లావ్యాప్తంగా జరుగుతున్నాయి అని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్ఐ ఎస్ శ్రీశాంత్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యసక్తి శవం లభ్యం



కామారెడ్డి, ·( కామారెడ్డి సెగ్మెంట్ దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సన్నపల్లి బస్టాండ్లో గుర్తుతెలియని వృద్ధునిశవం గుర్తించినట్లు ఎస్ఐ. రాజు తెలిపారు. గురువారం ఎస్ఐ. మాట్లాడుతూ.. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని, ఎవరైనా గుర్తుపడితే కామారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ మొబైల్ 8712686148 నంబర్ కు కాల్ చేయాలని కోరారు.

# కోదాడ లోయాదవ సదర్ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ..

కోదాడ కోదాడ- హుజూర్నగర్ సదర ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కొదాడలో నవంబర్ 3న జరిగే యాదవుల సదర్ సమ్మేళనం కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరుతూ కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గారి చేతుల మీదగా యాదవుల సదర్ సమ్మేళన పోస్టర్ ను ఆవిష్కరించారు... వచ్చేనెల మూడవ తారీఖున జరిగే సదర్ సమ్మేళన కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.



# సాదాసిదాగా ఉపాధిహామి ప్రజావేదిక" కానరాని కూలీలు !

**– మూడు మైకులు లేకుండా తూతూ మంత్రంగా విచారణ !**




వేంసూరు ఖమ్మం జిల్లా వేంసూరు మండల కార్యాలయాల సముదాయ%శీ% వెనుక బహిరంగ ప్రదేశంలో నిర్వహించిన ఉపాధిహామీ పథకం 15 వ విడత సామాజిక తనిఖీ,ప్రజావేదిక కూలీలు లేకుండా సాదాసీదాగా జరిగింది. ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ప్రజావేదిక వద్ద జిల్లా అధికారి మాట్లాడటానికి, తనిఖీ బృందం మాట్లాడటానికి,బాధ్యులైన ఉపాదిహామీ సిబ్బంది,గ్రామ పంచాయతీ కార్యదర్శులు సమాధానం తెలపడానికి వేరు వేరు మైకులు ఏర్పాటు చేయాల్సి ఉండగా సక్రమంగా వినిపించని సౌండ్ బాక్స్ ,కేవలం ఒక్కటే మైకు ఏర్పాటు చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం అయింది. కార్యక్రమ నిర్వహణలో డొల్లతనం కొట్టొచ్చినట్లు అగుపించింది. మస్టర్ షీట్ లలో కూలీల సంతకాలు లేకుండా కూలీల వేతనాలు మంజూరు చేశారని,కూలీలు పనులు చేయకుండానే హాజరు వేసి పేమెంట్ చేశారని కొన్ని గ్రామాలలో నిర్ధారణ అయిందని,చేసిన పనుల వివరాలు తెలిపే బ్లాక్ బోర్డు లు రాయకుండానే బిల్లులు మంజూరు చేశారని,ఏడు నెలల పాటు మొక్కల సంరక్షణలో పని చేసిన కూలీలకు పేమెంట్ చేయలేదని తనిఖీ బృందం ఏకరువు పెట్టారు. ఈ కార్యక్రమంలో: -గ్రామీణాభివృద్ధి సహాయ అధికారి శిరీష,ఏపిఓ కోటేశ్వరరావు,తాత్కాలిక ఎంపీడీఓ నాగేశ్వరరావు,ఈ. సి. శంకర్,ఏ పిడి వెంకటపతిరాజు పాల్గొన్నారు.

# కంకర క్రషర్ యజమానులపై పోలీసులకు ఫిర్యాదు.



మిడ్జిల్. మండలంలోని బైరంపల్లి గ్రామ శివారులో నిర్వహిస్తున్న క్రషర్ కంకర మిషన్ యజమానులపై బైరంపల్లి గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్రషర్ మిషన్లకు నడిచే భారీ బరువున్న కంకర లోడ్లతో టిప్పర్ల ద్వారా కంకరను రవాణా చేయడంతో గ్రామంలో రోడ్లు అధ్వానంగా తయారవుతున్నాయని కంకర క్రషర్ యజమానులు అసర్కాన్. సంజీవరెడ్డి. లపై గురువారం గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. భారీ లోడ్లతో టిప్పర్ నడపడం వల్ల రోడ్లు అద్వానంగా గుంతలు గా మారడంతోపాటు దుమ్ము. ధూళి. ఇండ్లలో వచ్చి వంట చేసేటప్పుడు గాని ఇండ్లలో అన్నం. తినేటప్పుడు దుమ్ముచేరి. గ్రామస్తులు అనేక రోగాల పాలు అవుతున్నారని సూచించారు. వెంటనే చర్యలు తీసుకొని గ్రామంలో నుండి టిప్పర్లు రాకుండా అరికట్టవలసిందిగా స్థానిక ఎస్సై శివనాగేశ్వర నాయుడు. ను గ్రామస్తులు కోరారు.

# విద్యార్థులు పోలీసు శాఖపై అవగాహన కలిగి ఉండాలి





విద్యార్థులు పోలీసు శాఖపై అవగాహన కలిగి ఉండాలని ముధోల్ సిఐ మల్లేష్ అన్నారు. గురువారం మం డల కేంద్రమైన ముధోల్ పోలీస్ సర్కి ల్ కార్యాలయంలో పోలీసు అమరవీ రుల సంస్మరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల, రవీంద్ర ఉన్నత పాఠశాల, శ్రీ అక్షర పాఠశాల, ప్ర భుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్ ను సందర్శించి, విధి ని ర్వహణలో పోలీసులు చేస్తున్న సేవ లపై విద్యార్థులకు సీఐ తెలియజేశా రు. పోలీసులు వినియోగించే ఆయు ధాలు, నేరం జరిగిన స మయంలో వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ రిజిస్టర్ ఏలా నమోదు చేయాలని విద్యార్థుల కు క్లుప్తంగా తెలియజేశా రు. అనంతరం సిఐ మాట్లాడుతూ సమా జం శాంతి యుతంగా కొనసాగాలంటే పోలీస్ తన విధి నిర్వహణలో అంకితభావం తో పనిచేయాలని అన్నారు. విద్యార్థు లకు డయల్ 100, సైబర్ మోసాలు,డ్ర గ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయి కిరణ్ ఏఎస్సైలు లస్మారెడ్డి,సాయబ్ రావు , పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# పలు హొటల్స్ లో మున్సిపల్ అధికారులు తనిఖీలు.





కోరుట్ల, జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ బీ తిరుపతి ఆదేశాల మేరకు పట్టణంలోని పలు హొటల్స్ లలో అధికారులు తనిఖీలు చేశారు. టిఫిన్ సెంటర్ లలో బిర్యానీ హొటల్లు స్వీట్ హౌస్ అండ్ బేకరీ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారందరూ వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకుని వాళ్లు వినియోగించు నూనె, పాత్రలు పరిశుభ్రరంగా లేనందున వాటిని పరిశీలించి జరిమానాలు విధించారనీ మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అందరికీ బట్ట సంచుల వాడాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని టిఫిన్ సెంటర్ బిర్యాని సెంటర్ స్వీట్ హౌస్ అండ్ బేకరీ లు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

# డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,పెడమర్తి ఇంద్ర బాబుకు ఘన సన్మానం

**– డిఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ జిల్లా పంచాయతీ సెక్రటరీ ఫోరమ్ అధ్యక్షులుకు సన్మానం**



హుజూర్‌నగర్ తెలంగాణ పంచాయతీ సెక్రటరీ జిల్లా ఫోరం అనుబంధం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పిడమార్తి ఇంద్రబాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హుజూర్ నగర్ టోన్ హాల్ నందు డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు తన మిత్ర బృందంతో ఇంద్ర బాబు కు శాలువాతో పూల బొకేతో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ చిన్ననాటి మిత్రుడు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికవ్వడం చాలా సంతోషంగా ఉందని,ఇంద్ర బాబు మంచి మనసు, మృదు స్వబావి, తోటి వారు ఆపదలో ఉంటే ఆదుకునే వ్యక్తి, సేవ గుణం కలవాడు ఇటువంటి మంచి మనసున్న మా ఇంద్ర బాబు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో బుల్లెద్దు అరుణ్, పాశం నరసింహారావు, ఇట్టి మల్ల వినోద్, కామల్ల రాజా,నూక తొట్టి ప్రమోద్, తాళ్ల ప్రసాద్ ,లచ్చి మల్ల హరీష్, ఉండేటి కిషోర్, కోల్లపూడి ఇస్సాక్ , చుట్ట గొల్ల నాగేందర్,శ్రీధర్, శ్రీనివాస్,విజయ్ సారధి , తదితరులు పాల్గొనడం జరిగింది

# ఇంటింటా సర్వేకు శిక్షణ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా.



మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి. తేది.29.10.2024. రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ప్రధాన ఉద్దేశం రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే ఈ సర్వే అని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై మంగళవారం మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి శేఖర్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టరు సూపర్ వైజర్లకు శిక్షణా కార్యక్రమాన్నిఏర్పాటు చేసారు. సిపిఓ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో సర్వే ఎలా నిర్వహించాలని, డేటాను ఎలా సేకరించాలి, సర్వేలో ఎదురరుయ్యే సాధారణ సమస్యలను ఎలా పరిష్కరించాలి అనే విషయాల పై వివరంగా అదనపు కలెక్టరు సూచనలు అందించారు. ఎన్యూమరేటర్లు వారికి కేటాయించిన ఈబి లో ప్రతి కుటుంబాన్ని క్రమపద్దతిలో జాబితా తయారు చేసి ప్రతి కుటుంబానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం సేకరించాలని, అనంతరం హౌజింగ్ లిస్ట్ అయిన ప్రతి ఇంటి ముఖ్య ద్వారానికి ప్రక్కన స్టిక్కర్ ని అతికించాలన్నారు. ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిలోని వారితో గౌరవంగా, మర్యాదగా మాట్లాడాలని సూచించారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబయజమాని నుండి సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచబడతుందన్నారు. ఎన్యూమరేషన్ లో నింపిన షెడ్యుల్ ఫారాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. ఎన్యుమరేటగర్ నిర్దేశించిన డేటా ఎంట్రీ కేంద్రానికి వచ్చి ఆపరేటర్ తో డేటా ఎంట్రీని పూర్తి చేయించాలన్నారు. సూపర్ వైజర్లు ఫీల్డ్ లో ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. ఎన్యుమరేటర్లు సేకరించిన డేటాలో 10 శాతం రాండమ్ కుటుంబాలను ఎంచుకుని ఇఆ ఇండ్లను సందర్శించి డేటాను మరలా తనిఖీ చేయాలన్నారు. సర్వే ప్రక్రియలో కిందిస్థాయి ఎన్యూమరేటర్లకు మార్గదర్శకంగా వ్యవహరిస్తూ సహాయం అందించాలన్నారు. సర్వే సమర్థవంతంగా నిర్ణీత సమయంలో పూర్తి చేయడానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం సర్వేకు సంబంధించిన నిర్ణీత ఫారాలను ఏవిధంగా పూరించాలనే అంశం పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపారు.

# జేఈఈ మెయిన్ షెడ్యూల్ 2025 జేఈఈ మెయిన్ సెషన్ 1 (జనవరి) పరీక్షల షెడ్యూల్ విడుదల.. ప్రారంభమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి. న్యూఢిల్లీ అక్టోబర్ 29: దేశవ్యాప్తంగా ఎన్‌ఐటీలు, ట్రిపుల్‌ఐటీలు, కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే సాంకేతిక విద్యా సంస్థల్లో బీటెక్, బీఆర్క్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ మెయిన్ 2025 తొలి విడత పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) సోమవారం షెడ్యూల్ విడుదల చేసింది. 2025-26 విద్యా సంవత్సరానికి గాను రెం2 సెషన్ల (జనవరి, ఏప్రిల్) చొప్పున జేఈఈ మెయిన్స్ నిర్వహించనుంది. ఇందులో మొదటి సెషన్ పరీక్షలు జనవరి 22వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. అక్టోబర్ 28 నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. నవంబర్ 22 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. నవంబర్ 22వ తేదీ రాత్రి 11.50 గంటలల్లోగా ఫీజు చెల్లించేందుకు గడువుగా నిర్ణయించారు. జనవరి మొదటి వారంలో పరీక్ష కేంద్రాలను ప్రకటిస్తుంది. పరీక్షకు 3 రోజులు ముందుగా ఎన్టీఏ వెబ్‌సైట్‌లో అడ్మిట్ కార్డులు విడుదలవుతాయి. జేఈఈ మెయిన్ సిలబస్‌లో ఎలాంటి మార్పు లేదని, యథావిథంగా ఉంటుందని వెల్లడించింది. జనవరి 22 నుంచి 31వరకు జేఈఈ మెయిన్ సెషన్ 1 పరీక్షలు జరుగుతాయి. ఆయా తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి 12 గంటలకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రోజుకు రెండు షిఫ్టుల చొప్పున ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు జరుగుతాయి. ఇక ఫిబ్రవరి 12న తుది ఫలితాలు వెల్లడిస్తారు. జేఈఈ మెయిన్స్‌ను 13 ప్రాంతీయ భాషల్లో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇక రెండో విడత పరీక్షలు ఏప్రిల్ 1 నుంచి జరగనున్నాయి. ఈ మేరకు మెయిన్ ప్రవేశ పరీక్షల షెడ్యూళ్లను జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) షెడ్యూల్‌లో తెలిపింది. గతేడాదితో పోలిస్తే ఈసారి 40 రోజులు ఆలస్యంగా షెడ్యూల్ విడుదలైందని చెప్పవచ్చు. గతేడాది జనవరి 24వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభమవగా, ఈసారి 2 రోజులు ముందుకు జరిపారు. జేఈఈ మెయిన్ పేపర్ 1, 2లకు కలిపి గత ఏడాది 12.30 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు లక్షన్నర మంది దరఖాస్తు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా 31 ఎన్‌ఐటీల్లో 24 వేలకుపైగా, ట్రిపుల్‌ఐటీల్లో 8,500లకుపైగా బీటెక్ సీట్లున్నాయి. వీటిల్లో ఎన్‌ఐటీల్లో 50 శాతం సీట్లు సొంత రాష్ట్రాల విద్యార్థులకు కేటాయిస్తారు. జేఈఈ మెయిన్‌లో కనీస అర్హత మార్కులు సాధించిన తొలి 2.50 లక్షల మందికి మాత్రమే అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు అవకాశం ఉంటుంది. దేశవ్యాప్తంగా ఎన్‌ఐటీలు, ట్రిపుల్‌ఐటీల్లో బీటెక్ సీట్లను జేఈఈ



మెయిన్ ర్యాంకుల ఆధారంగానే భర్తీ చేస్తారు. ఐఐటీల్లో బీటెక్‌లో చేరాలంటే మెయిన్‌లో ఉత్తీర్ణులైన వారు జేఈఈ అడ్వాన్స్‌డ్ తప్పనిసరిగా రాయాల్సి ఉంటుంది.

**జేఈఈ మెయిన్ 2025 సెషన్ 1 షెడ్యూల్**

ఆన్‌లైన్ దరఖాస్తులు అక్టోబర్ 28 నుంచి నవంబరు 22 వరకు కొనసాగుతాయి

**హాల్‌టికెట్లు విడుదల తేదీ:** పరీక్షకు 3 రోజుల ముందు

**పరీక్ష తేదీ:** జనవరి 22 నుంచి జనవరి 31 వరకు

**ఫలితాల ప్రకటన తేదీ:** ఫిబ్రవరి 12

జేఈఈ మెయిన్ 2025 సెషన్ 2 షెడ్యూల్

**ఆన్‌లైన్ దరఖాస్తులు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 24 వరకు కొనసాగుతాయి**

**హాల్‌టికెట్లు విడుదల తేదీ:** పరీక్ష తేదీకి 3 రోజుల ముందు

**పరీక్ష తేదీ:** ఏప్రిల్ 1 నుంచి 8 వరకు

**ఫలితాల ప్రకటన తేదీ:** ఏప్రిల్ 17

# వేరుశనగ 44కిలోలబస్తా ధర 3,500రూ"లతో రైతు భరోసాకేంద్రము ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**- డి చిన్నప్ప యాదవ్**



ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సింగనమల మండలంలోని మట్లగోంది ,కల్లుమడి గ్రామ పొలాలలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి వేరుశన కాయలు, పత్తి పంట, ఆముదం పంటలను పరిశీలించి తదనంతరం కల్లుమడి రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ శాఖ ఏడిఏ వెంకట రాముడుగారు, సింగనమలమండల ఏఓ అన్వేష్ గారితో పంటల పరిస్థితిపై రైతుల అవస్థల పైన వారి దృష్టికి తీసుకురావడం జరిగింది తదనంతరం ఏపీ రైతు సంఘం అనంతపురం జిల్లా సమితి అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ, సింగనమల మండలం తో పాటు జిల్లా వ్యాప్తంగా వేరుశెనగ ,పత్తి, కంది ఆముదము ,మొక్కజొన్న సద్ద తదితర పంటలతో పాటు ఉద్యాన పంటలు కూడా ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోవడం జరిగినది ఎందువలనగా రైతులు పెట్టిన పంటలన్నీ పెట్టుబడి కూడా చేతికి రాక అప్పుల పాలవుతున్నారు ఈరోజు వేరుశెనగ రైతుల పరిస్థితి చూస్తే పంట నూర్పిడి చేసి కళ్ళల్లోనే గిట్టుబాటు ధరలేక, కొనేవారు లేక దిక్కుతోచక ఆందోళన చెందుతున్నారు మరోపక్క మిగతా పంటలు కూడా చీడపీడలతో పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదు మొన్న వచ్చిన తుఫానులకు అన్ని పంటలు కూడా దెబ్బతిన్నాయి తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టపరిహారం పంటల బీమా వచ్చే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు ఉద్యాన శాఖ అధికారులు కృషి చేయాలని గత సంవత్సరం వేరుశెనగ 44 కిలోల బస్తా ధర 3500రూ" ఉంటే ఈరోజు అదే 44 కిలోల బస్తా ధర 2000 రూపాయలు కూడా అడిగే పరిస్థితి లేదు అందుకే మద్దతుధరల చట్టం తేవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా అనేక సందర్భాల్లో డిమాండ్ చేస్తున్నా పాలకులుపట్టించుకోలేదు, తక్షణమే ప్రభుత్వము రైతు భరోసా కేంద్రాల ద్వారా వేరుశనగ పంటను 44 కిలోల బస్తా ను 3,500 రూపాయలకు కొనుగోలు చేయాలి పత్తి క్వింటా ధర 10వేల రూపాయలు లతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలి జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి మరియు చిరుధాన్య పంటలు కూడా చీడపీడలతో ఎదుగు బోదుగు లేకుండా పంటలున్నాయికావున ప్రభుత్వం పిచికారి మందులు కూడా 90% సబ్సిడీతో రైతులు అందించాలని పంటల బీమా 2023 సంబంధించి తక్షణమే ప్రకటించి రైతులు అందించాలని పంట నష్ట పరిహారం మిస్ మ్యాచింగ్ నిధులను తక్షణమే రైతులు ఖాతాలో జమ చేయాలి %చీణూ% ప్రభుత్వంరైతులఅదాయాన్ని 2020 సంవత్సరానికిఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న వాగ్దానాన్ని ఇప్పటికైనా దృష్టి సారించాలి మద్దతు ధరల కోసం 3 వేల కోట్ల రూపాయలుకేటాయించాలి జాతీయ విపత్తు నిర్వహణల కోసం 4వేల కోట్ల రూపాయలు కేటాయించాలి, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి లేకుంటే రైతు ఆత్మహత్యలకు కారకులు ప్రభుత్వం బాధ్యత వహించాలి అని వ్యవసాయ శాఖ అధికారులకు దృష్టికి తీసుకురావడం జరిగినది. పాల్గొన్నవారు, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి ,రామసుబ్బారెడ్డి, రైతులు ,గురుమూర్తి, చంద్రమోహన్, సురేష్, ఓబులేష్ ,నల్లప్ప, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నా

# అగాపే ఆశ్రమంలో అన్నదానం



యాడికి మండలం, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో మునగల ప్రసాదు, (ఆర్టీసీ డ్రైవర్) భార్య సాలమ్మ వారి పెద్ద కుమారుడు అనిల్ కోడలు సుప్రియ 5వ పెళ్లిరోజు శుభ సందర్భముగా భోజనాలు సిద్ధపరిచి ఆశ్రమంలోని వారికందరికీ అన్నదానం చేశారు. మా వివాహ శుభ సందర్భముగా, అగాపే ఆశ్రమంలో ఇలా అన్నదానం చేయడం మాకు ఎంతో సంతోషకరం అన్నారు. చిన్న కుమారుడు నతానియల్, కుటుంబ సభ్యులు, కమలాకర్, చిన్నా, మోషే , బంధుమిత్రులు పాల్గొన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారికి శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ రోజు తాడిపత్రి పట్టణం లోని పద్మావతి ఫంక్షన్ హాల్ సత్యసాయి ఫంక్షన్ హాల్ లలో జరిగిన వలిమ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి అన్న



# ర్యాగింగ్ అనేది చట్టరిత్యా నేరం, ర్యాగింగ్ కు పాల్పడి చట్టం ముందు దోషులుగా నిలువొద్దు..

**- చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి, మాదకద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీసు శాఖకు సహకరించాలి.**



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబరు 29 ఉత్తమ డాక్టర్లు గా ఎదిగి జిల్లా మెడికల్ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి. మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ఎలాంటి సమాచారం ఉన్న 8712656777 కు సమాచారం ఇవ్వండి: జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్. గారు. ఈ రోజు సంగారెడ్డి జిల్లా మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్ సెన్సిటైజేషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్. గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మెడికల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ర్యాగింగ్ అనేది చట్టరిత్యా నేరం, ఎవ్వరైనా ర్యాగింగ్ కు పాల్పడినట్లైతే శిక్షార్హులు అవుతారన్నారు. కొంత మంది విద్యార్థులు ర్యాగింగ్ చేస్తూ, ఇతర విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసి, ఆనందిస్తున్నారని, అలాంటి వారి సమాచారాన్ని నిర్భయంగా జిల్లా పోలీస్ షీ-టీం నెంబర్: 8712656772, %యా-చీఖఎ% 8712656777 లేదా డైల్ 100 కు పిర్యాదు చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, మాదకద్రవ్యాల ఉనికి లేకుండా చేయడానికి జిల్లాలో ప్రత్యేకంగా నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్ ను ఏర్పాటు చేసి, విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గంజాయి, గుట్కా, సిగరెట్ వంటి ఇతర మత్తు పదార్థాలకు బానిసలైతే, మత్తులో జీవితాలు చిత్తు అవుతాయన్నారు. విద్యార్థిని, విద్యార్థులు మొదటగా చదువు పై దృష్టి సారించాలని, అనవసర సరదాలకు పోయి, కష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు. మీ తల్లిదండ్రులు మీ పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, కష్టపడి చదివి భవిష్యత్తులో ఉత్తమ డాక్టర్లుగా ఎదగాలని సూచించారు. ర్యాగింగ్, ఈవ్ టీసింగ్, గంజాయి వంటి ఇతర మాదకద్రవ్యాల జోలికి వెళ్ళి చట్టం ముందు దోషులుగా నిలుబడవద్దన్నారు. విద్యార్థులు నూతన చట్టాల గురించి అవగాహన కలిగి, చట్టాలకు లోబడి ఉండాలని మెడికోలకు సూచించారు. విద్యార్థులు అడిగిన సందేహాలకు వివరణతో కూడిన సమాధానాలు చెబుతూ, మీ అందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా..సుధామాధురి, సూపరింటెండెంట్ డా..అనిల్ కుమార్,, మెడికల్ కళాశాల ప్రొఫెసర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు పురస్కారాన్ని అందుకున్న

**- ప్రముఖ సామాజిక సంఘ సేవకుడు ఆనంద్ కృష్ణారెడ్డి**

**- ఆనంద్ కృష్ణారెడ్డి కి అవార్డు ప్రధానం చేసిన మెదక్ ఎంపి రఘునందన్ రావు**

**- ఆనంద్ కృష్ణారెడ్డి సేవలను కొనియాడిన ప్రముఖులు**



దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం గ్రామ నివాసి అయినా ఆనంద్ కృష్ణారెడ్డి మానవతా వాదిగా తన తండ్రి అడుగుజాడలో నడుస్తూ అనేక సామాజిక కార్యక్రమాలతో ప్రముఖ సంఘసేవకుడిగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నందున అతని సేవలను గుర్తించి శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ, శ్రీ భవాని కూచిపూడి నర్తనశాల సమిష్టిగా నిర్వహించిన భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో భాగంగా, ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు పురస్కారాన్ని కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కి బీరంగగూడెం శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం సన్నిధిలో ఏర్పాటుచేసిన అవార్డు పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవినేని రఘునందన్ రావు, ప్రముఖ జ్యోతిష్య శాస్త్రజ్ఞుడు దైవజ్ఞ శర్మ, శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ సంస్థ అధినేత డా. కళా అశోక్ నక్కా, శ్రీ భవాని కూచిపూడి నర్తనశాల అదియేత్రి భవాని, దళిత రత్న డా. ఏర్పుల శ్రీనివాస్ చేతుల మీదుగా గౌరవ సన్మానాన్ని చేసి ఏపీజే అబ్దుల్ కలాం అవార్డును ప్రతిష్టాత్మకంగా అందించడం జరిగింది,ఈ సందర్భంగా కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చేసిన సేవలను సభలో ముఖ్య అతిథి గా విచ్చేసిన మాధవనిని రఘునందన్ రావు, వేదికను అలంకరించిన పలువురు వక్తలు ప్రసంగించారు. కార్యక్రమంలో భారత్ బుక్ ఆఫ్ రికార్డ్ అధినేత కె.వి. రమణారావు, ఘంటసాల పవన్ కుమార్, రాధా మోహన్, దళిత రత్న డా. ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్,పలువురు ప్రముఖులు ఆనంద్ కృష్ణారెడ్డిని అభినందించడం జరిగింది ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నేను చిన్ననాటి నుండి నా తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ పేద ప్రజల కన్నీటి తుడవడం కోసం, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం, మహిళ హక్కుల పరిరక్షణ కోసం, బడుగు బలహీనవర్గాల విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు అందుకోవడం కోసం, నా వంతు ఆర్థిక సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ, నిరంతరం పేదల శ్రేయస్సు కోసం పరితపిస్తున్న నా సేవలను గుర్తించి నాకు జాతీయ ఏపీజే అబ్దుల్ కలాం అవడు ఎంపిక చేసి ప్రతిష్టాత్మకంగా అవార్డును నాకు అందించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ఈ అవార్డును కీర్తిశేషులు నా తండ్రి గారికి, సేవా కార్యక్రమంలో నాకు సంపూర్ణ సహకారం అందిస్తున్న మా కుటుంబ సభ్యులకు ఈ అవార్డును అంకితం చేస్తున్నానని, సమాజంలో మరింత సేవలను చేయుటకు మరింత బాధ్యత పెరిగిందని ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి తెలియడం తెలియజేయడం జరిగింది.

# నూతనంగా నిర్మించనున్న పోలీస్ స్టేషన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మున్సిపల్ కార్యాలయస్థలపరిశీలన

**- పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి. 29 అక్టోబర్ సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమున్పూర్ ముస్సపల పరిధిలోని నవ్య రోడ్డులో నూతనంగా నిర్మించనున్న పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన స్థలాలను పరిశీలించిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి పాఠశాలకు రెండు ఎకరాలు, పోలీస్ స్టేషన్ కు రెండు ఎకరాలు, మున్సిపల్ కార్యాలయానికి ఎకరాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. మూడు శాఖలు సమన్వయంతో పని చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఎమ్మార్వో రాధా, సీఐ నాగరాజు, స్థానిక కౌన్సిలర్లు, అధికారులు.



# స్థానిక సంస్థలలో బీసీ లకు దమాషా వారిగా రిజర్వేషన్లను కల్పించాలి



నిజామాబాద్ జిల్లా సమీకృత (కలెక్టర్) కార్యాలయంలో మంగళవారం రోజున తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దమాషా బహిరంగ విచారణ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పలువురు అధికారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బీసీలలోని కులాలు తమ స్థితిగతులను, అలాగే రిజర్వేషన్ల పరంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి కొరకై పాటుపడే విధంగా ఈ కమిషన్ ప్రభుత్వానికి నివేదికను అందించాలని, అత్యంత వెనుకబడిన కులాలను ఎంబీసీ లలో కలిపి రిజర్వేషన్ కల్పించాలని, అలాగే కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని, బీసీలకు ఎంబీసీలకు దక్కాల్సిన ప్రభుత్వ పథకాలు వీరికే చెందే విధంగా చూడాలని కోరారు. అందుకు కమిషన్ చైర్మన్ సభ్యులు స్పందిస్తూ వివిధ బిసి కులాల సభ్యులు తెలిపిన వివరాలను పొందుపరిచామని రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కమిషన్ ద్వారా నివేదికను అందిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ఎంబీసీ అధ్యక్షులు పురాణే అజయ్ కుమార్, అశోక్ రెడ్డి, జిల్లా జంగమ సమాజ ప్రతినిధులు సిద్ధి లింగప్ప, గణాచారి శివకుమార్, గంగప్ప, నర్సింగ్ అప్ప, వెంకటేష్ అప్ప పురానే దిలీప్ కుమార్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అడిగిన దానికి సమాధానం చెప్పు.. పోలీస్ పై రఘునందన్ రావు ఫైర్




సిద్దిపేట జిల్లా తిమ్మారడ్డిపల్లిలో ఉద్రిక్త పరిస్థిత నెలకొంది. ప్రార్థనా మందిరం నిర్మాణ విషయంలో ఇరు వర్గాల మధ్య వివాదం చెలరేగింది. నిర్మాణాన్ని అడ్డుకొని గోడ కూల్చారంటూ ఓ వర్గంపై మరో వర్గం కుకూనురుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఓ వర్గానికి చెందిన 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో అరెస్టయిన వారికి బీజేపీ ఎంపీ ఆర్ రఘునందన్‌రావు మద్దతుగా నిలిచారు. సిద్దిపేట జిల్లా తిమ్మారెడ్డిపల్లిలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ప్రార్థనా మందిరం నిర్మాణ విషయంలో ఇరు వర్గాల మధ్య వివాదం చెలరేగింది. నిర్మాణాన్ని అడ్డుకొని గోడ కూల్చారంటూ ఓ వర్గంపై మరో వర్గం కుకూనురుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఓ వర్గానికి చెందిన 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో అరెస్టయిన వారికి బీజేపీ ఎంపీ ఆర్ రఘునందన్‌రావు మద్దతుగా నిలిచారు.

తమ పార్టీ కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేస్తే.. ఊరుకునేది లేదని పోలీసులకు ఆయన సూచించారు. ప్రభుత్వ భూమిలో అనుమతులు లేకుండా నిర్మాణం జరుగుతుంటే తమ పార్టీ కార్యకర్తలు అడ్డుకున్నారని పోలీసులకు ఈ సందర్భంగా ఆయన వివరించారు. ప్రభుత్వం చేయాల్సిన పనిని తమ పార్టీ కార్యకర్తలు చేశారన్నారు. చట్ట ప్రకారం కాకుండా ఇష్టానుసారం అరెస్ట్ చేస్తే సహించేది లేదని పోలీసులకు ఈ సందర్భంగా ఆర్ రఘునందన్ రావు హెచ్చరించారు.

# తెలంగాణకు గుడ్ న్యూస్.. రాష్ట్రంలో హార్ట్ స్టంట్ తయారీ పరిశ్రమ ప్రారంభించిన ప్రధాని మోడీ

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి. సంగారెడ్డి జిల్లా సుల్తాన్ పూర్ మెడికల్ డివైజ్ పార్క్ లో హార్ట్ స్టంట్లు తయారు చేసే పరిశ్రమను ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ధన్వంతరి జయంతి, 9వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో హార్ట్ స్టంట్ల తయారీ పరిశ్రమ ను ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, హార్ట్ స్టంట్ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. మెడికల్ డివైజ్ పార్కుకు మరిన్ని పరిశ్రమలు రావాలని, మెడికల్ డివైజ్ ఎక్విప్ మెంట్ లో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. పెద్దలకు రూ. 5 లక్షల ఆరోగ్య బీమా షురూ దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పై బడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత వార్షిక ఆరోగ్య బీమా సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య పరికరాలు, బల్క్ డ్రగ్స్ ఉత్పత్తి చేసే కంపెనీలకు సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహక పథకం(పీఎల్ఐ)ను అమలు చేస్తోంది. ఈ స్కీం కింద ఐదు ప్రాజెక్టులకు ప్రధాని మోడీ పచ్చజెండా ఊపారు. దేశంలోని గర్భిణులు, 16 ఏళ్లలోపు బాలలకు 12 వ్యాక్సిన్లను అందించే సమాచారాన్ని ఎప్పటికప్పుడు డిజిటలైజ్ చేసే ప్రత్యేక 'యూ-విన్' పోర్టల్‌ను మోడీ ప్రారంభించారు.



# జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఆయుర్వేద వైద్య అవగాహన కార్యక్రమం

**– ముఖ్యఅతిథిగా హాజరైన పంబల దుర్గాప్రసాద్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సంగారెడ్డి జిల్లా**







సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని ఆయుర్వేద వైద్యుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న పంబల్ల దుర్గాప్రసాద్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆయుర్వేదం ద్వారానే ఆరోగ్యంగా,, దృఢంగా మన పెద్దలు జీవించినారు నేడు తాత్కాలిక ఉపశమనం కోసం ఇంగ్లీష్ వైద్యానికి అలవాటు పడంతో సైడ్ ఎఫెక్ట్ గురడం జరుగుతుంది. కావున ధరవంతరి గారి ఆయుర్వేద వైద్యాన్ని ప్రభుత్వాలు ప్రజలకు చేరువచేసి అందుబాటులో తేవాల్సి ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయుర్వేద వైద్యం తోనే రోగాలను శాశ్వతంగా దూరం చేసి ఆయురారోగ్యాలతనే ఈ దేశాన్ని, ప్రజలను కాపాడవచ్చని ఈ సందర్భంగా విద్యార్థులతో పంచుకోవడం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ ఎం సబిత ఫార్మసిస్ట్ ఏం నరసయ్య చౌటకూర్ పి.హెచ్.సి,, ప్రిన్సిపాల్ ధనరాజ్ ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మోహన్ ,జోగ్యల్ల రాజు,కాడి రాజు తదితరులు పాల్గొనడం జరిగింది



ఈ రోజు హన్మకొండ జిల్లా కేంద్రంలోని హంటర్ రోడ్డు లోని మిరమిడ్ ధ్యాన మందిరం లో సేవాలాల్ సేన మీదటి విడత ప్రజా రగ్ జోల్ యాత్ర సన్నాహక సమావేశం సేవాలాల్ సేన హన్మకొండ మరియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు కునుసోత్ మురళి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా సేవాలాల్ సేన యావస్థాపక ప్రణాళిక త్రి సభ్య కమిటీ చైర్మన్ ధారవత్ ప్రేమ్ చంద్ నాయక్ గారు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు, ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు అంగోత్ రాంబాబు నాయక్ మాట్లాడుతూ బంజారా సంస్కృతి సంప్రదాయలను రక్షిచ0లని జనాభా దామాషా ప్రకారం రావాల్సిన హక్కులను సాధించాలని చెప్పారు, అనంతరం కాకతీయ యూనివర్సిటీ నుంచి సేవాలాల్ విద్యార్థి విభాగం నుంచి వంకుడొత్ అశోక్ నాయక్ అధ్యక్షుడు గా నియమించారు, అలాగే సేవాలాల్ సేన హసన్ పర్తి మండల అధ్యక్షుడు గా భూక్యా రాజు నాయక్ ని నియమించరు, ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షుడు భూక్య చిన్న బాబు నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి మరియు జనగామ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్, సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షుడు %వ్రా% నాయక్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్ రైతు సేన రాష్ట్ర అధ్యక్షుడు భద్రు నాయక్, నాయక్ , మహిళ సేన రాష్ట్ర అధ్యక్షురాలు పద్మ భాయ్ మరియు సేవాలాల్ సేన వివిధ జిల్లాల నాయకులు మరియు కార్యదర్శి లు భూక్య రామకృష్ణ మరియు నవీన్ నాయక్, రాజు నాయక్, రాజకుమార్,అఖిల్ నాయక్, ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నియామకం.

**– ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన భారత ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ.**

**–ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ చైర్మన్ సిఆర్ పాటిల్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**




ఢిల్లీ/ ఏలూరు, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు భారత ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పరిధిలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి మరియు గ్రామాల్లో, పట్టణాల్లో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా నిధులు రాబట్టేందుకు శక్తి వంచన లేకుండా తనవంతుగా కృషి చేస్తానని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తనను సభ్యుడిగా నియమించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ చైర్మన్ సిఆర్ పాటిల్, సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటికే ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఇంధనం మరియు సహజవాయువు స్టాండింగ్ కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తుండగా, తాజాగా కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఎంపీ మహేష్ కుమార్ ను నియమించడం పట్ల ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మహోత్తరులను యజించుదాం - రేబిస్ వృత్తాంతము - లూయిస్ పాశ్చర్

సుమారు రెండు సంవత్సరాల క్రిందట ఒక కర్మాగారం పక్కనుంచి నడుచుకుంటూ వెళ్తున్నాను. కుక్క వెంటబడింది. వెనక్కి తిరిగి కుక్కని అదిలించాను. అది వెనక్కి తగ్గింది. సరే అని ముందుకు పోతుంటే మళ్ళీ వెంటబడింది. మళ్లీ అదిలిస్తే వెనక్కి వెళ్ళింది. సరే అని నేను ముందుకు కదిలాను. మళ్ళీ కథ పునరావృతం. గట్టిగా అదిలించి, అది బాగా వెనక్కి వెళ్లిన తరువాత నేను ముందుకు పోవడం ప్రారంభించాను. ఏదో చీలమండ వద్ద ముళ్ళు లాగ తగిలితే చూసాను. అదే కుక్క కరిచింది, కానీ కర్మాగార ఉద్యోగి కసిరితే వెళ్ళిపోయింది. కానీ రక్కినట్టు అయి చర్మం కొంచెం తొలగింది. ఇంట్లో అందరూ రేబిస్ ఇంజక్షన్ తీసుకోమని చెప్పారు. అది పిచ్చి కుక్క అయితే, ఇంజక్షన్ తీసుకోకుంటే మరణం ఖాయం. ఖాయమే కాదు మరణమే శరణ్యం కూడా. ఎందుకంటే ఆ మరణం చాలా ఘోరంగా ఉంటుంది. కుక్క చావు అంటారు కానీ దాని కన్నా తీవ్ర నరక యాతన ఉంటుంది - పిచ్చి కుక్క కరిచి దాని మూలంగా చనిపోతున్న వ్యక్తి చావు. 1885 వరకు పిచ్చి కుక్క కరవటం వలన కలిగే వ్యాధికి చికిత్స లేదు. మరణం ధృవం. పిచ్చికుక్క వ్యాధిని రేబిస్ అని పిలుస్తారు. జలభీతి వ్యాధి (హైడ్రోఫోబియా) అని కూడా అంటారు. అలాంటి భయంకర వ్యాధికి చికిత్స కనుగొన్న వారిని ఏమని వర్ణించగలం? వారి ఋణం ఎలా తీర్చుకోగలం? ఆ వివరాలు తెలుసుకుందాము. అటువంటి వారి సేవలను గుర్తించడం వలన అటువంటి వారిని, అటువంటి మేధ, ఆలోచనలు ఉన్న వారిని ప్రోత్సహించిన వారమవుతాం. దాని వలన తిరిగి మనమే ప్రయోజనం పొందుతాము. మంచిని పెంచండి. కుళ్లుతో వెనక్కి లాగకండి. మంచి నిర్ణయాలు తీసుకున్నవారు ఇలాంటి కుళ్ళువాళ్ళని లెక్క చేయరు, ప్రజాహితం వారి ధ్యేయం.

ప్రపంచంలోని అత్యధిక మానవ రేబిస్ ను భారతదేశం కలిగి ఉంది, ప్రధానంగా వీధి కుక్కల కారణంగా. కుక్కలను చంపడాన్ని నిషేధించిన 2001 చట్టం కారణంగా వీటి సంఖ్య బాగా పెరిగింది. భారతదేశంలో రేబిస్‌తో ప్రతి సంవత్సరం 20,000 మంది మరణిస్తున్నారని అంచనా, ఇది ప్రపంచ మొత్తంలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ

### రేబిస్ వృత్తాంతము

జూలై 1885లో, అల్సాస్‌కు చెందిన తొమ్మిదేళ్ల జోసెఫ్ మీస్టర్‌ను వెర్రి కుక్క 14 సార్లు కరిచింది, ప్రాణాంతక పరిణామాలతో. . అతని తల్లి, మేరీ-ఏంజెలిక్, లూయిస్ పాశ్చర్ అనే శాస్త్రవేత్త వెర్రి కుక్కలకు టీకాలు వేస్తున్నాడని విన్నది. ఆమె పారిస్ వెళ్లి తన కొడుకును రక్షించమని వేడుకుంది. (జోసెఫ్ వచ్చినప్పుడు) ఏమీ చేయకపోతే అతను చనిపోతాడని స్పష్టమైంది. ఆ సమయంలో, రేబిస్ ఒక ప్రాణాంతక వ్యాధి, దీనికి చికిత్స లేదు. అయినప్పటికీ, లూయిస్ పాశ్చర్ యొక్క సహకారులు (వారిలో ఎమిలే రౌక్స్) రాబిస్ వ్యాక్సిన్‌ను ఇవ్వడానికి ఇష్టపడలేదు, ఎందుకంటే ఇది కుక్కలు మరియు కుందేళ్ళలో మాత్రమే విజయవంతంగా పరీక్షించబడింది. మానవులపై ఇంకా పరీక్షించబడలేదు. పాశ్చర్ వ్యాక్సిన్‌ను మానవులలో పరీక్షించడానికి ఒక వైద్యుని సంకల్పం డాక్టర్ జాక్వెస్ జోసెఫ్ గ్రాంచర్ బాలుడికి టీకాలు వేయమని లూయిస్ పాశ్చర్ మరియు అతని సహచరులను ఒప్పించాడు మరియు అల్సాస్ నుండి వచ్చిన బాలుడికి చికిత్సను అందించాడు. ప్రతిరోజు పదిరోజుల పాటు డాక్టర్ గ్రాంచర్ 12 డోసుల వ్యాక్సిన్‌ను వేసాడు. ఒక నెల లోపే, ఫలితం స్పష్టంగా కనిపించింది: జోసెఫ్ మీస్టర్ రక్షించబడ్డాడు! ఈ మొదటి మానవ రాబిస్ టీకా అద్భుతమైన విజయాన్ని సాధించింది. క్షయవ్యాధిలో నిపుణుడైన డాక్టర్ జాక్వెస్ జోసెఫ్ గ్రాంచర్, 1884లో లూయిస్ పాశ్చర్‌ను కలిశాడు. అతను తరువాత పాశ్చర్ యొక్క వైద్య సలహాదారు అయ్యాడు మరియు జంతువులపై పరీక్షించిన టీకా అభివృద్ధితో సహా అతని రేబిస్ పరిశోధనలో పాల్గొన్నాడు.జోసెఫ్ మీస్టర్ (1876-1940) అతను, లూయిస్ పాశ్చర్ కలిసి అభివృద్ధి చేసిన రాబిస్ వ్యాక్సిన్ ద్వారా రక్షించబడ్డాడు. కృత్రిమంగా క్షీణించబడిన సూక్ష్మజీవితో టీకాలు పొందిన మొదటి మానవుడు జోసెఫ్ మీస్టర్. బాక్టీరియాలజీ పితామహుడుగా లూయిస్ పాశ్చర్ గుర్తింపు పొందాడు.

### రాబిస్ టీకా: వైద్యపరమైన పురోగతి

పురోగతి చాలా విస్తృతమైన చిక్కులను కలిగి ఉండింది. రేబిస్ వ్యాధిగ్రస్తులు వ్యాక్సిన్ తీసుకోవడానికి ప్రపంచం నలుమూలల నుండి వచ్చారు. రోగుల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల లూయిస్ పాశ్చర్ ప్రయోగశాలకు దూరంగా ప్రత్యేక టీకా కేంద్రాన్ని ఏర్పాటు చేయమని డాక్టర్ గ్రాంచర్‌ను ప్రేరేపించాడు. దాని పేరు ఇన్స్టిట్యూట్ పాశ్చర్.

ఇన్స్టిట్యూట్ పాశ్చర్ యొక్క సృష్టిలో గ్రాంచర్ చురుకైన పాత్రను పోషించాడు, ఇన్స్టిట్యూట్‌కు అనుగుణంగా భూమిని కనుగొని దాని నిర్మాణాన్ని పర్యవేక్షించాడు. నవంబర్ 14, 1888న, ఇన్‌స్టిట్యూట్ పాశ్చర్ ప్రారంభించబడిన రోజున, ఫ్రెంచ్ అధ్యక్షుడు సాడి కార్నోట్ డాక్టర్ గ్రాంచర్‌ను లెజియన్ ఆఫ్ హానర్ యొక్క గ్రాండ్ ఆఫీసర్ స్థాయికి పెంచారు.

### రేబీస్

రేబీస్ ను పిచ్చికుక్క వ్యాధి, జలభీతి వ్యాధి (హైడ్రోఫోబియా) అని కూడా అంటారు. ఇది క్షీరదాలకు చెందిన జంతువుల నుండి జంతువులకు వ్యాపించే ఒక వైరల్ వ్యాధి. ఉదాహరణకు కుక్కలు, నక్కలు, తోడేళ్ళు, పిల్లులు, ఎలుగుబంట్లు, కోతులు, తదితర మాంసాహార జంతువులు జబ్బుతో ఉన్న జంతువు మనిషికి కరిచినచో ఈ వ్యాధి మనుషులలో వ్యాప్తిచెందును. జంతువులలోనైనా, మనుషులలోనైనా ఈ వ్యాధి కనిపిస్తే చనిపోవడం తప్ప మందులేదు. పిచ్చికుక్క కరిచిన వెంటనే టీకాలు (వ్యాక్సిన్ ) వేసుకుంటే ప్రమాదమేమీ ఉండదు. నూటికి నూరుపాళ్లు సురక్షితము.

మనుషులలో వ్యాధి గుర్తించే విధానము

రేబిస్ నరాలకు, మెదడుకు సంబంధించిన వ్యాధి. మెదడులో 'ఎన్-సెఫలైటిస్' అనే వాపు, కందుట లక్షణాలను కలుగజేయును. మిగతా ఏ వైరస్ వ్యాధి వలనైనా ఈ ఎన్-సెఫలైటిస్ లక్షణాలు కనిపించవచ్చును. ఉదా. హెర్పీస్ వైరస్, ఎంటిరో వైరస్, ఆర్బోవైరస్, ముఖ్యముగా హెర్పెస్ సింప్లెక్ష్ టైప్ 1, వేరిసెల్లా జోస్టర్, మొదలగునవి. కొన్ని ప్రయోగశాల పరీక్షల వలన తేడాను కనిపెట్టాలి.

### వ్యాధి వ్యాపించే విధానము

ఏ క్షీరదమైనా, మానవులతో కలిపి ఈ వ్యాధికి గురి కావచ్చును. ఈ వైరస్ ఉన్న జంతువు ఇతర జంతువులను, మనుషులను కరడం వలన ఒకరి నుండి ఇంకొకరికి ఈ వ్యాధి వ్యాపించును. కొన్ని సమయాలలో గాలిలో ఈ వైరస్ ఎగిరి వ్యాపించే అవకాశమూ ఉంది. ఉదా: గనులలో పనిచేసే కార్మికులు అక్కడ తిరిగే ఈ వ్యాధివున్న గబ్బిలాల ద్వారా మనుషులకు, మ్యూకస్ పొరలద్వారా వైరస్ సోకే అవకాశముంది, కాని ఎక్కువగా గబ్బిలాలు కరడం ద్వారానే ఈ జబ్బు సోకే అవకాశము చాలా ఎక్కువ. మనుషుల నుండి మనుషులకు కరుచుట వలన, కొంతమేరకు చర్మం లేదా కార్నియా (కాచపటలము, శుక్లమండలము, నల్లగుడ్డు) మార్పిడి , ముద్దుల వలన వ్యాపించే అవకాశమూ ఉంది.

కచ్చితమైన జబ్బుతో బాధ పడుతున్న ఏ జంతువైనా మనుషులకు కరిస్తే రేబీస్-వైరస్ బాహ్య నాడీమండలము ద్వారా కేంద్రనాడీమండలం చేరి వ్యాధి లక్షణాలు కలుగజేయును. ఇలా జరుగడానికి పట్టే కాలము 9 రోజులనుండి 90 రోజులలో జరుగును, దీనినే ఉద్భవనకాలము (ఇంక్యుబేషన్ పీరియడ్) అంటాము. మన శరీరము పై మెదడుకు ఎంత దగ్గరగా కరిస్తే అంత తొందరగా వ్యాధి మెదడుకు చేరే అవకాశముంది.

### వ్యాధి లక్షణాలు

ఈ వ్యాధితో బాధపడుచున్న జంతువు లోనూ, మనుషులలోనూ ఒకే విధమైన లక్షణాలు ఉంటాయి. గాభరాగా ఉండడం, తికమక పడడం మితిమీరిన భయము, భయంకరమైన చూపు, తనదైన లోకములో విహరించడం, నోటి వెంబడి లాలాజలం కారడం, గొంతు నొప్పి, ఏమీ మింగలేకపోవడం, నీటిని, ద్రావకాలను చూస్తే భయపడడం, ఇతరులను చూసి భయపడి కరిచేయడం మున్నగునవి. ఈ లక్షణాలు ముదిరి, గొంతు కండరాలు పక్షవాతానికి గురియై మనిషి ఏమీ తినలేక అపస్మారక స్థితి లోకి వెళ్లిపోయి చనిపోవును. జబ్బు లక్షణాలు కనిపించిన 2 నుండి 10 రోజులలో చనిపోవును. ఒకవేళ అరుదుగా బ్రతికినా మెదడు దెబ్బతిని పిచ్చివాడుగా బ్రతుకును.

చికిత్స: అంతర్జాలములో ఉన్న చెదురు ముదురు సమాచారము, మూఢ నమ్మకాలు వదిలి ఒక ఉత్తమ వైద్యుని సంప్రదించి వైద్య సలహాలు సూచనలు పాటించి ప్రాణాలు కాపా డుకోవాలి. క్రింద ఇచ్చిన సమాచారం వైపైని సేకరించిన సమాచారం మాత్రమే.

వ్యాధి రాకుండా కాపాడుకోవడం : మనుషులలోను, జంతువులలోను ఈ వ్యాధి రాకుండా టీకా మందు వేసుకొని కాపాడుకోవచ్చు. 1885 లో లూయిస్ పాచ్చర్, ఇమిలె రౌక్స్ ఈ వాక్సిన్ ని కనుగొన్నారు. దీనిని ఏ ఆర్ వి ( రేబిస్ వ్యతిరేక వాక్సిన్) అంటాము. దీనిని మొదట 9 సంవత్సరాల బాలుని (జోసెఫ్ మైస్టర్) పై 1885 జూలై 06 న ఉపయోగించారు.

వాక్సిన్ తయారు చేయు విధానము : మొదట రేబిస్ వైరస్ క్రిములను జంతువుల (గొర్రె) మెదడు కణాలలో ప్రయోగశాలలో పెంచి వాటిని నిర్జీవము చేసి శుద్ధిచేసి తగినటువంటి ద్రావకములో నిలువచేసి చర్మాంతర్గతం గా ఇంజక్షన్ చేసేవారు. ఇప్పుడు కొన్ని ఆధునిక పద్ధతులు అవలంబిస్తున్నారు. ముందుగా వాక్సిన్ తీసుకోవడం : ఎక్కువగా పెంపుడు జంతువులతో గడిపేవారు, పశువైద్యులకు, పశువైద్యసిబ్బందికి, జంతుప్రదర్శన శాలలో పనిచేసేవారికి రేబిస్ ఎక్కువగా వున్న ప్రదేశాలలో తిరిగేవారికి ఇవ్వాలి.

చికిత్సా విధానము : ఈ కుక్క కాటు (ఏ జంతువైనా సరే) మూడు రకాలు తేలికపాటి , మితమైన , తీవ్రమైనవి . ఏది ఏమైనా కరిచిన చోట సబ్బుతో బాగా కడగాలి, యాంటిసెప్టిక్ లోషన్ రాయాలి. గాయము బాగా ఎక్కువైనా కుట్లు వేయకూడదు, వేసితే వైరస్ క్రిములు కుట్లు లోపల ఉండిపోయి జబ్బు ఎక్కువ అవడానికి ఆస్కారముంటుంది. రోజూ పరిశుభ్రం (క్లీనింగ్) చేసుకోవడం మంచిది. తీవ్రమైన కాటు అయితే గాయము చుట్టూ నిష్క్రియ వాక్సిన్ ఇంజక్షన్ చేయాలి. నొప్పి తగ్గడానికి డాక్టర్ సలహా మేరకు నొప్పిని తగ్గించే మాత్రలు వాడాలి. గాయము చీము పట్టకుండా యాంటిబయోటిక్కు వాడాలి.

ఆయా జంతువు 10 రోజులు నిజముగా రేబిస్ అయినదో కాదో పరిశీలనలో వుంచాలి.

కుక్క పిచ్చి ప్రవర్తన చూడాలి

కుక్క సొంగ కార్చుచున్నదేమో చూడాలి

కుక్కకు గజ్జి వగైరా వున్నాయేమో చూడాలి

పెంచిన కుక్కా, వూర కుక్కా అడిగి తెలుసుకోవాలి

ప్రతి పిచ్చి కుక్క కాటుకి పూర్తి కోర్సు ఇంజక్షన్లు వేసుకోవాలి వీరోసెల్ రేబిస్ వాక్సిన్ అయితే 0 - 3 - 7 - 14 - 28 - 90 రోజుల కోర్సు వాడాలి ఇది కండరాల ఇంజక్షన్ గా తీసుకోవచ్చు.

వాక్సిన్ తీసుకోని పక్షంలో రేబీస్ వ్యాధి పూర్తిస్థాయిలో వచ్చి మనిషి చనిపోవును. ఈ వ్యాధికి చికిత్స లేదు.

# ఆరోగ్యం పాడవకుండా ఇవి తింటే చాలా మంచిది

మనందరికీ ఉదయాన్నే లేచి బెడ్ మీద కాఫీ తాగడం అలవాటు. రాత్రి తిన్న ఆహారం జీర్ణమై, ఉదయానికి కడుపు ఖాళీగా ఉంటుంది. అలాంటప్పుడు మనం ఖాళీ కడుపుతో ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఇవ్వాలి. కానీ కాఫీ లేదా టీ తాగడం ద్వారా మన శరీరానికి కెఫీన్ కంటెంట్‌ని అందజేస్తున్నాం. ఇది దీర్ఘకాలంలో ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. కడుపు ఆకలిగా ఉన్నప్పుడు వీలైనన్ని ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తినడం మంచిది. ఇది మన జీర్ణశక్తిని , జీర్ణక్రియను బాగా ఉంచుతుంది. అయితే ఉదయాన్నే తినదగిన అటువంటి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు ఏమిటి? వీటిని



తినడం వల్ల మన శరీరానికి కలిగే ప్రయోజనాలు ఏమిటి? ఇలాంటి ప్రశ్నలు సహజంగానే తలెత్తుతాయి. సెలబ్రిటీ న్యూట్రిషనిస్ట్ రీతుహా దివాకర్ ఈ కథనంలో అన్నింటికి సమాధానం ఇచ్చారు. ఆరోగ్యంగా ఉండాలంటే ఖాళీ కడుపుతో వీటిని తినండిఅరటిపండు: అరటిపండు అన్ని సమయాలలో లభించే ఆరోగ్యకరమైన పండు. ఇది మన మలబద్ధకం సమస్యకు , అజీర్తికి దివ్యౌషధం. పొటాషియం పుష్కలంగా ఉండే అరటిపండ్లను తినడం వల్ల మన రక్తపోటు కూడా అదుపులో ఉంటుంది. అంతే కాకుండా ఇందులో ఫైబర్, విటమిన్ బి6, మెగ్నీషియం, కాపర్, మాంగనీస్, ప్రొటీన్ , ఇతర మూలకాలు పుష్కలంగా ఉన్నాయి. జీర్ణవ్యవస్థ సమస్యలు ఉన్నవారు అరటిపండు తీసుకోవడం ద్వారా జీర్ణశక్తిని పెంచుకోవచ్చు. ఇంట్లో అరటిపండ్లను ప్లాస్టిక్ కవర్‌లో ఉంచే బదులు గుడ్డ సంచిలో పెట్టుకోండి. నానబెట్టిన ఎండుద్రాక్ష: బాదం గింజల తొక్కలో టానిన్లు పుష్కలంగా ఉంటాయి . అలా తినడం వల్ల మనం తినే ఆహారంలో ఉండే పోషకాలు మన శరీరానికి సరిగా అందవు. కాబట్టి బాదం గింజలను నీళ్లలో నానబెట్టి పొట్టు తీయడం మంచిది. ఇది మనకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది.

మీరు ఇన్సులిన్ రెసిస్టెన్స్, డయాబెటిస్, పిసిఒడి లేదా నిద్రలేమితో బాధపడుతుంటే, నాణ్యమైన బాదంపప్పులను ఎంచుకుని తినడం అలవాటు చేసుకోండి.నానబెట్టిన ఎండుద్రాక్ష: ఎండు ద్రాక్షలో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. నీళ్లలో నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. నీటిలో నానబెట్టిన ఎండు ద్రాక్షను తీసుకోవడం వల్ల ప్రేగు కదలికలు మెరుగుపడతాయి , జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది రోజంతా మనకు శక్తిని , శక్తిని ఇస్తుంది. రుజుతా దివాకర్ మాట్లాడుతూ స్త్రీలు తమ రుతుక్రమానికి ముందు పది రోజుల పాటు రోజూ ఆరు నుంచి ఏడు ఎండు ద్రాక్షలను నీటిలో నానబెట్టడం మంచిది.

# నెల రోజుల పాటు నాన్ వెజ్ మానేస్తే శరీరం ఏమవుతుంది?

మాంసాహారం తినే వారికి దాని పేరు చెబితేనే ఫుల్ కుషీ అవుతుంటారు. మాంసం తినడం వల్ల శరీరానికి అనేక రకాల పోషకాలు అందుతాయి. అయితే ఇటీవలి కాలంలో కొందరు మాంసాహారం మానేస్తున్నారు. కొందరు వ్యక్తులు మాంసాహారం తినకూడదని కూడా తినేవారికి సలహా ఇస్తున్నారు. దీని గురించి ఉజాలా సిగ్నస్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌లో డైటీషియన్‌గా ఉన్న డా. ఏక్తా సింఘాల్ సమాచారాన్ని పంచుకున్నారు. మాంసాహారులు ఇటీవల శాకాహారులుగా మారుతున్నారు. దీనికి అనేక కారణాలు ఉండవచ్చు. ప్రధానంగా ఆరోగ్య ప్రయోజనాలు , మొక్కల ఆధారిత ప్రత్యామ్నాయ ఆహారాల లభ్యతకు ఆపాదించబడింది. మాంసాహారం, మాంసాహార అలవాట్లు మానేయడం వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలుంటాయని వైద్యులు చెబుతున్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్‌లో ఇంటర్నల్ మెడిసిన్ విభాగంలో సీనియర్ కన్సల్టెంట్‌గా ఉన్న డా. అథర్ పాషా మాంసాహారాన్ని వదులుకుంటే మొక్కలతో కూడిన ఆహారపదార్థాల వల్ల శరీరానికి ఎక్కువ పోషకాలు లభిస్తాయని, దీంతో పర్యావరణం కూడా సమతుల్యం అవుతుందన్నారు. మొక్కల ఆధారిత ఆహారంలో గుండె జబ్బులు , అధిక రక్తపోటు, మధుమేహం , క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల గురించి భయపడాల్సిన అవసరం లేదని డా. ఏక్తా సింఘాల్ చెప్పారు. కాబట్టి మీరు మీ ఆహారంలో మొక్కల ఆధారిత ఆహారాలను ఎక్కువగా చేర్చుకుంటే, మీరు మాంసం తినకుండానే అన్ని రకాల అద్భుతమైన పోషకాలను పొందుతారు . ఒక నెల పాటు నాన్ వెజ్ ఫుడ్ తినడం మానేస్తే మీ శరీరంలో ఈ మార్పులు వస్తాయని అంటున్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్‌లో ఇంటర్నల్ మెడిసిన్ విభాగంలో సీనియర్ కన్సల్టెంట్‌గా ఉన్న డా. మాంసాహారాన్ని వదులుకుంటే మొక్కలతో కూడిన ఆహారపదార్థాల వల్ల శరీరానికి ఎక్కువ పోషకాలు లభిస్తాయని, దీంతో పర్యావరణం కూడా సమతుల్యం అవుతుందని అథర్ పాషా చెబుతున్నారు. మొక్కల ఆధారిత ఆహారాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మంచి జీర్ణ శక్తిని ఇవ్వడమే కాకుండా మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది.

# ముక్కు దిబ్బడతో ఇబ్బంది పడుతున్నారా!

మామూలుగా వాతావరణం చేంజ్ అయినప్పుడు లేదంటే ఏదైనా చల్లని పదార్థాలు వంటివి తీసుకున్నప్పుడు దగ్గు జలుబు వంటివి ఇబ్బంది పెడుతూ ఉంటాయి. కొన్నిసార్లు ముక్కు దిబ్బడ కారణంగా చాలామంది తీవ్ర ఇబ్బంది పడుతూ ఉంటారు. రాత్రి సమయంలో అయితే సరిగ్గా శ్వాస అందగా నిద్ర కూడా పట్టదు. చిన్నపిల్లల్లో కూడా ఈ సమస్యను మనం చూస్తూనే ఉంటాం. అయితే



ఈ ముక్కుదిబ్బడ దగ్గు జలుబు సమస్య నుంచి ఉపశమనం పొందడం కోసం చాలా రకాల మెడిసిన్స్ ని ఉపయోగించడంతో పాటు కొందరు ఇంట్లోనే కొన్ని హెూమ్ రెమెడీస్ ని కూడా ఫాలో అవుతూ ఉంటారు. అలాంటప్పుడు కొన్ని రెమెడీస్ ఫాలో అయితే ఈ ముక్కు దిబ్బడ ఇబ్బంది నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు అని చెబుతున్నారు. మరి అందుకోసం ఏం చేయాలి అన్న విషయాన్ని వస్తే.. ఉప్పు కలిపిన నీటిని ముక్కులో వేసుకోవడం వల్ల తేమ పెరుగుతుంది. తద్వారా ముక్కుదిబ్బడ తగ్గుతుందని చెబుతున్నారు.. ఉప్పునీరు ముక్కులో ఉండే వ్యర్థాలను తొలగించే శ్వాసనాలను శుభ్రపరిచే శ్వాస అందే విధంగా చేస్తాయట. ఇందుకోసం గోరువెచ్చని నీటిలో చిటికెడు ఉప్పు కలిపి ఆ ద్రావణాన్ని ముక్కులో వేసుకోవాలి చెబుతున్నారు. మరొక రెమిడీ విషయానికి వస్తే.. వేప నూనె లేదా యూకలిప్టస్ ఆయిల్ తో ముక్కుదిబ్బడను తగ్గించుకోవచ్చట. ఈ నూనెలను ఆవిరి పట్టడం వల్ల శ్వాస నాళాల్లో ఉండే శ్లేష్మాన్ని కరిగించి, శ్వాస మార్గాలను సాఫీగా చేస్తాయని చెబుతున్నారు. అలాగే ఆవిరి పట్టడం ద్వారా ముక్కులోని శ్లేష్మాన్ని సులభంగా కరిగించి, దిబ్బడను తగ్గించుకోవచ్చు. ఒక పాత్రలో వేడి నీటి ఆవిరిని దుప్పటి కప్పుకుని శ్వాసగా తీసుకోవాలి. దీని వల్ల ముక్కులో ఉండే శ్లేష్మం త్వరగా కరుగుతుంది. అలాగే దగ్గు జలుబు చేసినప్పుడు చల్లనీరుకు బదులుగా గోరువెచ్చని నీరు తాగడం వల్ల ముక్కులో ఏర్పడిన అదనపు శ్లేష్మాన్ని తగ్గించుకోవచ్చని చెబుతున్నారు. ఇది శరీరానికి తేమను అందించి శ్వాస మార్గాలను తెరిచి, ముక్కులో నెమ్మదిగా శ్వాస తీసుకోవడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. అలాగే అల్లం రసానికి తేనె కలిపి తీసుకుంటే ముక్కు దిబ్బడ తగ్గుతుందట. అలాగే అల్లం కషాయం వెచ్చగా తాగినా మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు. అల్లం లోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శ్వాస మార్గాలను సాఫీ చేస్తాయి. ఒక టీ స్పూన్ అల్లం రసం, ఒక టీ స్పూన్ తేనె కలిపి తాగడం ద్వారా ఉపశమనం పొందవచ్చు.

# కీళ్లనొప్పులు పెరగకుండా ఉండాలంటే

మారుతున్న వాతావరణం కారణంగా పలు రకాల ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి. వాటిలో కీళ్ల నొప్పుల సమస్య ఒకటి. గతంలో ఈ సమస్య వృద్ధులను మాత్రమే ఇబ్బంది పెట్టేది. కానీ నేటి కాలంలో వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారు దీని బారీన పడుతున్నారు. నానాటికీ దిగజారుతున్న జీవనశైలి కారణంగా యువతలో ఈ సమస్య కనిపిస్తుంది. వాతావరణం చల్లగా మారడంతో ఈ సమస్య మరింత పెరుగుతుంది. అయితే దీని కోసం మందులు వేసుకునే బదులు ఇంటి నివారణ చిట్కాలు తీసుకోవడం మంచిది.. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. వాతావరణం మారడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో చలి తీవ్రతంగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో కీళ్ల నొప్పులతో బాధపడేవారి సమస్యలు మరింత పెరుగుతుంది. కీళ్లనొప్పుల సమస్య అన్నికాలాల్లో కొనసాగుతూనే ఉన్నప్పటికీ, చలికాలంలో నొప్పి తీవ్రంగా వస్తుంది. దీని కారణంగా రోజువారీ పనులు చేసుకోవడం కష్టం అవుతుంది. చలి కారణంగా కీళ్లలో విపరీతమైన నొప్పులు రావడం, వేళ్లు, కాలి వేళ్లలో వాపు రావడం వల్ల దేనినైనా పట్టుకోవడం కూడా కష్టమవుతుంది. అటువంటి పరిస్థితిలో, వైద్యులు రాసిచ్చే మందులు తీసుకోవడం కంటే ఇంటి నివారణ చికిత్సలు తీసుకోవడం ఉత్తమంగా ఉంటాయి. శీతాకాలంలో కీళ్ల నొప్పి బాగా పెరిగినప్పటికీ, అసౌకర్యంగా ఉన్నప్పటికీ తేలికపాటి కదలికలతో వ్యాయామం చేస్తే, ఉపశమనం లభిస్తుంది. ఇది రక్త ప్రసరణను పెంచడంలో సహాయపడుతుంది. రక్తం వేడెక్కినప్పుడు, చేతులు, కాళ్ళలో వాపు తగ్గడం ప్రారంభమవుతుంది. కాబట్టి వైద్యుల సలహా మేరకు మీ సౌకర్యాన్ని బట్టి వ్యాయామం చేయాలి. మీకు వ్యాయామం చేయడానికి సమయం



లేకపోతే, రోజూ స్ట్రెచింగ్ కూడా చేయవచ్చు. దీనితో చేతులు, కాళ్ళలో కదలిక ఏర్పడి నొప్పి నుంచి వేగంగా ఉపశమనం కలిగిస్తుంది. మీరు కూర్చున్నప్పుడు కూడా స్ట్రెచింగ్ చేయవచ్చు. చలి కారణంగా ఈ నొప్పి చాలా పెరుగుతుంది. అందుకే ఎల్లప్పుడూ శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి వెచ్చని దుస్తులను ఉపయోగించాలి. చేతులు, కాలి వేళ్లకు సాక్స్. గ్లోవ్స్ వినియోగించాలి. నొప్పి ఉన్న ప్రదేశాన్ని వేడి నీటితో కాపడం పెట్టుకోవాలి. ఆలాగే వేడి నీరు తాగడం వల్ల కూడా చాలా వరకు ఉపశమనం లభిస్తుంది.

# సీజనల్ వ్యాధుల అంతు చూసే నల్ల మిరియాలు

మారుతున్న వాతావరణం కారణంగా ఎక్కువ మంది జలుబు, దగ్గు, జ్వరం వంటి సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మనల్ని మనం రక్షించుకోవడం చాలా ముఖ్యం. ఇలాంటి సీజనల్ వ్యాధులకు నల్ల మిరియాలు ఔషధంగా పనిచేస్తుంది. నల్ల మిరియాలలో యాంటీమైక్రోబయల్, యాంటీ అలెర్జిక్, యాంటీ బాక్టీరియల్, యాంటీ గ్యాస్, డైయూరిటిక్, డైజెస్టివ్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థను, రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. చలికాలంలో మిరియాల కషాయం తాగితే జలుబు, దగ్గు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతే కాకుండా మిరియాలు తినడం వల్ల గొంతు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. బరువు తగ్గడంలోనూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. మీరు కూడా ఊబకాయంతో సతమతమవుతున్నట్లయితే, దాన్ని తగ్గించుకోవడానికి మిరియాలు మీ ఆహారంలో చేర్చుకోవచ్చు. కండరాలు, కీళ్ల నొప్పులతో బాధపడేవారు ఆహారంలో మిరియాలు చేర్చుకోవడం మంచిది. మిరియాలు కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. వీటిల్లోని యాంటీ-అలెర్జిక్, ఆర్థరైటిక్ గుణాలు నొప్పి, మంటను తగ్గిస్తాయి.

# కొలెస్ట్రాల్ అదుపులో ఉండాలా..?



దీపావళి పండుగ చాలా దగ్గరలో ఉంది. ప్రతి ఇంట్లో రకరకాల స్వీట్లు తయారు చేసి ఫుల్లుగా లాగించేస్తుంటారు. పండగ అంటేనే సంతోషాల సమయం. కానీ పండుగ సీజన్‌లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా చాలా ముఖ్యం. పండుగల సమయంలో చాలా మంది ఎక్కువగా తింటారు. ఈ కారణంగా వారిలో కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. పండగల సమయంలో ఇంట్లోని పెద్దలు స్వీట్లను తినడానికి ఇష్టపడతారు. సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వరుణ్ బన్సాల్ ఏం చెబుతున్నారంటే.. స్వీట్లు పరిమితికి మించి తీసుకుంటే, ఎల్‌డిఎల్ అంటే శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడం ఖాయం అని హెచ్చరిస్తున్నారు. ఇది గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే ఈ కాలంలో ముఖ్యంగా వృద్ధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వారి ఆహారం, పానీయాలపై శ్రద్ధ ఉంచాలి. పండగ వేళ తినండి. కానీ అతిగా తినకండి. అలాగే, అతిగా తినడాన్ని అదుపులో ఉంచుకోవడానికి కొన్ని విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఈ సమయంలో తినే వంటకాల వల్ల కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అందుకే ఈ సమయంలో సరిపడా లిక్విడ్ డైట్ తీసుకోవాలని డాక్టర్ వరుణ్ చెబుతున్నారు. ఇది కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో ఉంచడానికి సహాయపడుతుంది. ప్రాసెస్ చేసిన జ్యూస్‌లు, తీపి పానీయాలకు బదులుగా కొబ్బరి నీరు, సాధారణ నిమ్మరసం, మజ్జిగ, లస్సీ తీసుకోవడం మంచిది. వేయించిన ఆహారం రుచిగా ఉంటుందనేది నిజమే కానీ అది ఆరోగ్యానికి చాలా హాని కలిగిస్తుంది. అందువల్ల, పండుగ సమయంలో కొవ్వు, తీపి, అధిక కేలరీల ఆహారాన్ని తినవద్దు. బదులుగా మీ ఆహారంలో ఆకుకూరలు, తాజా పండ్లు, తృణధాన్యాలు చేర్చుకోండి. తద్వారా కొలెస్ట్రాల్ ఎక్కువగా పెరగదు. పండుగల సమయంలో చాలా మంది అతిగా తింటారు. ఇది అసిడిటీ, కడుపు నొప్పి, అజీర్ణానికి కారణమవుతుంది. అందుకే పండుగల సమయంలో అతిగా తినడం మానుకోవాలి. ప్రతి కొన్ని గంటలకు కొద్దిగా కొద్దిగా తినడానికి ప్రయత్నించాలి. పండుగల సమయంలో తిన్న తర్వాత నీరసంగా అనిపించడం సహజమే. అయితే ఈ సమయంలో శారీరకంగా చురుకుగా ఉండేందుకు ప్రయత్నించాలి.

అందుకే వాకింగ్‌కు వెళ్లాలి. రోజూ 30 నిమిషాల నడక అలవాటు చేసుకోవాలి. పండుగల సమయంలో మీ ఆరోగ్యం క్షీణించకుండా ఉండాలంటే ఈ విషయాలను గుర్తుంచుకోండి. ఇది సంతోషకరమైన పండుగ. కాబట్టి మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోవడం ద్వారా మరింత సంతోషంగా ఉండండి.

# యాపిల్ పై తొక్క తీసి తింటున్నారా!



ప్రతిరోజు ఒక యాపిల్ తింటే వైద్యుల దగ్గరికి వెళ్లాల్సిన పనిలేదు అని అంటూ ఉంటారు. ఎందుకంటే ప్రతిరోజు ఒక యాపిల్ ని తీసుకోవడం వల్ల ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు తగ్గుముఖం పట్టడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. యాపిల్ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలను కూడా పొందవచ్చు. అయితే యాపిల్ తినేటప్పుడు కొంతమంది పైన తొక్క తీసేసి తింటే మరి కొందరు తొక్కతో అలాగే తింటూ ఉంటారు. మరి యాపిల్ తొక్క తీసి తింటే ఏం జరుగుతుంది? అలా తినవచ్చా తినకూడదా? ఇప్పుడు మనం తెలుసుకుందాం..రోజూ ఒక ఆపిల్ తింటే శరీరంలోని అన్ని వ్యాధులు దూరం అవుతాయట. కానీ మీరు ఆరోగ్యకరమైన ఆపిల్ తొక్కలను తొక్కతీసి తింటే, మీరు దాని నుండి ఎక్కువ ప్రయోజనం పొందలేరు అని అవుతున్నారు. ఎందుకంటే ఆపిల్ తొక్కలో అవసరమైన పోషకాలన్నీ ఉంటాయట. వీటిని తొక్క తీయడం వల్ల యాపిల్స్ లో ఉండే పోషకాలు తగ్గిపోతాయని చెబుతున్నారు. అలాగే యాపిల్స్ లో ఫైబర్, విటమిన్స్, మినరల్స్ తో పాటు యాంటీ ఆక్సిడెంట్స్ కూడా పుష్కలంగా ఉంటాయట. దీని కారణంగా ఈ పండును ప్రతి సీజన్లో ఎక్కువగా తింటారు. కానీ ఆపిల్స్ పై మైనం, పురుగుమందుల నష్టాన్ని నివారించడానికి, చాలా మంది దాని తొక్కను తొలగిస్తారు. దీని వల్ల యాపిల్స్ వల్ల కలిగే ప్రయోజనాలు తగ్గుతాయి. ఆపిల్ పండ్లను తొక్కతో తినడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయట. ఆపిల్ తొక్కతో తింటే అందులో ఉండే ఫైబర్ లభిస్తుందట. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుందట. అలాగే కాలేయ ఆరోగ్యానికి ప్రయోజనం చేకూరుస్తుంది. ఆపిల్ ను తొక్కతో తింటే అందులో ఉండే ఫైబర్ డయాబెటిస్ లో ఆకలిని నియంత్రించి జీర్ణక్రియను సరిచేస్తుందట. ఆపిల్ తొక్కలో క్వారెక్టిన్ అనే సమ్మేళనం ఉంటుంది, ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీగా పని చేస్తుంది. ఇది ఊపిరితిత్తులను, గుండెను అనేక వ్యాధుల నుండి రక్షిస్తుందట. ఆపిల్ తొక్కలో ఉండే పాలీఫెనాల్స్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంతో పాటు రక్తపోటును తగ్గిస్తాయని చెబుతున్నారు. దీనివల్ల గుండెలోని సిరలు మృదువుగా ఉండి వాటిలో ఎలాంటి అడ్డంకులు ఉండవట. దీనివల్ల గుండె జబ్బులు దరిచేరవట. ఆపిల్స్ తొక్కతీసి తినడం వల్ల కొద్దిసేపటికే ఆకలిగా అనిస్తుంది. ఆపిల్ తొక్కతో తింటే తృప్తిని ఇచ్చి ఎక్కువ సేపు కడుపు నిండిన అనుభూతి కలుగుతుందట. దీని వల్ల మీరు తక్కువ కేలరీలు తీసుకుంటారు. అది బరువు తగ్గడానికి సహాయపడుతుందట. అదే సమయంలో, ఆపిల్ తొక్కలలో ఉండే పాలీ ఫెనాల్స్ కొవ్వును గ్రహించడానికి , బరువు తగ్గడానికి సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కాగా యాపిల్స్ తొక్కలో విటమిన్ ఏ అలాగే విటమిన్ సి, విటమిన్ కేలు ఉంటాయి. వీటితో పాటుగా పొటాషియం ఫాస్ఫరస్ క్యాల్షియం కూడా ఉంటాయి. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. యాపిల్ తొక్కలు తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఆపిల్ పండ్లను తొక్కలతో తినేముందు వాటిని శుభ్రంగా కడగాలి. ఆపిల్ పై మైనపు పూత ఉన్నట్టు కనిపిస్తే దానిని తొలగించడానికి ఒక పెద్ద పాత్రలో ఒక లీటరు నీటిని తీసుకుని అందులో ఒక టీస్పూన్ బేకింగ్ సోడా కలపాలి. అందులో ఉప్పు కలపాలి. ఇప్పుడు ఈ గోరువెచ్చని నీటిలో ఆపిల్ వేసి అరగంట పాటు అలాగే ఉంచాలి. అరగంట తర్వాత ఆపిల్ ను నీళ్లలో నుంచి బయటకు తీసి కడిగేసుకోవాలి. ఇప్పుడు ఈ ఆపిల్ తినడానికి పూర్తిగా సురక్షితంగా ఉంటుంది.

# డైటింగ్ మానేసిన తర్వాత ఎలాంటి మార్పులు కనిపిస్తున్నాయి..?



ఈ రోజుల్లో ఊబకాయం ఒక అంటువ్యాధిగా ఉద్భవించింది, ప్రతి మూడవ వ్యక్తి దాని పట్టులో ఉంటాడు. ఊబకాయం కారణంగా, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అయితే ఊబకాయం సమస్య నుంచి బయటపడేందుకు జిమ్‌లో తీవ్రమైన శిక్షణ నుంచి డైటింగ్ వరకు అనేక విషయాలను అనుసరిస్తుంటారు. కానీ కొంతమంది డైటింగ్‌ను మధ్యలోనే వదిలేస్తారు, దీని కారణంగా శరీరంపై దాని ప్రభావం కనిపిస్తుంది. డైటింగ్ మానేసిన తర్వాత శరీరంలో చాలా మార్పులు కనిపిస్తాయని ఢిల్లీలోని ధర్మశిల నారాయణ హాస్పిటల్‌లోని గ్యాస్ట్రోఎంటరాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ మహేష్ గుప్తా చెప్పారు. మీరు డైట్ చేసినప్పుడు, మీ తినే , త్రాగే విధానంలో పెద్ద మార్పు ఉంటుంది. కానీ మీరు డైటింగ్ మానేసిన వెంటనే, శరీరంపై దాని ప్రభావం వెంటనే కనిపిస్తుంది. డైటింగ్ మానేసిన తర్వాత శరీరంపై ఎలాంటి ప్రభావాలు ఏర్పడతాయో మనం అర్థం చేసుకుందాం. డైటింగ్ సమయంలో, శరీరం కేలరీల లోటు స్థితిలో ఉంటుంది, దీని కారణంగా బరువు తగ్గడం ప్రారంభమవుతుంది. మీరు సాధారణ ఆహారం తినడం ప్రారంభించిన వెంటనే, శరీరం మళ్లీ ఎక్కువ కేలరీలు పొందడం ప్రారంభిస్తుంది. మీరు అకస్మాత్తుగా ఎక్కువ వేయించిన ఆహారాలు లేదా జంక్ ఫుడ్ తినడం ప్రారంభిస్తే, మీ బరువు వేగంగా పెరుగుతుంది. కానీ మీరు క్రమంగా సమతుల్య ఆహారాన్ని తీసుకుంటే, మీ బరువు స్థిరంగా ఉండవచ్చు. డైటింగ్ సమయంలో కడుపు, పేగులకు పరిమిత పరిమాణంలో, నిర్ణీత సమయంలో ఆహారం అందుతుందని డాక్టర్ మహేష్ చెప్పారు. డైటింగ్ మానేసిన తర్వాత, కడుపుపై ??ఒత్తిడి అకస్మాత్తుగా పెరుగుతుంది. మీరు తరచుగా లేదా అతిగా తినడం ప్రారంభిస్తే, అది జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. ఇది గ్యాస్ , అజీర్ణానికి కారణం కావచ్చు. డైటింగ్ సమయంలో శరీరంలోని జీవక్రియ మందగిస్తుంది. అదే సమయంలో, సాధారణ ఆహారపు అలవాట్లను అనుసరించడం ద్వారా, జీవక్రియ క్రమంగా మళ్లీ వేగవంతం అవుతుంది. అయితే, మీరు అకస్మాత్తుగా ఎక్కువ కేలరీలు తినడం ప్రారంభిస్తే , వ్యాయామం చేయకపోతే, శరీరం ఆ అదనపు కేలరీలను కొవ్వుగా నిల్వ చేయడం ప్రారంభిస్తుంది. డైటింగ్ సమయంలో, తక్కువ కేలరీల కారణంగా శరీరం తరచుగా అలసిపోతుంది. కానీ డైటింగ్ మానేసిన తర్వాత, శరీరం మళ్లీ తగినంత శక్తిని పొందడం ప్రారంభిస్తుంది, దీని కారణంగా శక్తి స్థాయి పెరుగుతుంది. డైటింగ్ మానేసిన తర్వాత కూడా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను కొనసాగించడం చాలా ముఖ్యం అని నిపుణులు అంటున్నారు.

# పొత్తి కడుపులో నొప్పి జ్వరం వస్తున్నాయా?



నీరు జీవితానికి మూలాధారం. నీళ్లు తాగకపోతే శరీరంలో రకరకాల సమస్యలు తలెత్తుతాయి. డీహైడ్రేషన్, చర్మ సమస్యలతోపాటు ఇతర శారీరక సమస్యలు కనిపిస్తాయి. నీళ్లు తాగకపోతే వచ్చే సమస్యల్లో కిడ్నీ సమస్యలు ఒకటి. తగినంత నీరు తాగకపోవడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి. పొత్తికడుపు లేదా నడుము భాగంలో భరించలేని నొప్పి ఈ వ్యాధి ప్రధాన లక్షణం. ఆధునిక జీవనశైలి, నియంత్రణ లేని ఆహారం మొదలైనవి కిడ్నీలో రాళ్లకు కొన్ని కారణాలు. మీకు కిడ్నీలో రాళ్లు ఉన్నాయో లేదో ఎలా తెలుసుకోవాలంటే? సాధారణంగా ఏదైనా వ్యాధి లక్షణాలు కనిపించినప్పుడు నిర్ధారణ అవుతుంది. అదేవిధంగా కిడ్నీలో రాళ్లు ఉన్నా కూడా కొన్ని లక్షణాలను చూస్తే అర్థమవుతుంది. ఈ వ్యాధి ప్రధాన లక్షణం కడుపు లేదా వెన్నునొప్పి. ముఖ్యంగా నొప్పి కింది పొత్తికడుపు నుంచి వెనుకకు కదులుతున్నట్లయితే, అది కిడ్నీలో రాళ్లకు సంకేతం కావచ్చు. ఈ వ్యాధి కారణంగా చాలా మందికి తరచుగా జ్వరం వస్తుంది. మళ్లీ మళ్లీ జ్వరం వస్తుంటే మాత్రం జాగ్రత్త. అలాగే మూత్రం రంగుపై కూడా శ్రద్ధ పెట్టాలి. దీని ద్వారా ఈ వ్యాధి నిర్ధారణ చేసుకోవడం జరుగుతుంది. మూత్రం ఎరుపు రంగులో ఉంటే, వైద్యుడిని వెంటనే సంప్రదించాలి. ఇతర మూత్రపిండ సమస్యలు కూడా ఎరుపు మూత్రానికి కారణమవుతాయి. ముఖ్యంగా పొత్తికడుపు నుంచి వెనుక వరకు నొప్పి.. కూర్చోవడం లేదా పడుకోవడం కూడా కష్టమయ్యే స్థాయికి చేరుకుంటుంది. కాబట్టి, ఈ లక్షణం ఉంటే మూత్రపిండ రాళ్లు, మరేదైనా మూత్రపిండాల సమస్యలు ఉన్నట్లు అర్థం చేసుకోవాలి. ఇందుకు నిర్దిష్ట పరీక్షలు కూడా చేసుకోవాలి. అయితే కొన్ని నియమాలు పాటిస్తే కిడ్నీలో రాళ్ల సమస్యను దూరం చేసుకోవచ్చు. వాటిలో మొదటిది తాగునీరు. అయితే నీరు ఎక్కువగా తాగడం ఆరోగ్యకరమైన సంకేతం కాదు. శరీర అవసరాలకు అనుగుణంగా నీటిని తీసుకోవాలి. ఇది కిడ్నీలకు మేలు చేస్తుంది. ఒక వయోజన వ్యక్తి రోజుకు 3–4 లీటర్ల నీరు త్రాగాలి. డైట్ మంచిదే కానీ కిడ్నీలో రాళ్లు వచ్చే అవకాశం ఉన్నట్లయితే అదనపు కాల్షియం రిచ్ ఫుడ్స్ కు దూరంగా ఉండటం మంచిది. పాలు లేదా పాల ఉత్పత్తులను ఎక్కువగా తినడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది. ఈ సాధారణ నియమాలన్నింటినీ పాటిస్తే, కిడ్నీలో రాళ్ల భయం చాలా వరకు తగ్గుతుంది. అయితే, ఈ వ్యాధి శరీరంలో పాతుకుపోయినప్పటికీ, ఇది తరచుగా మొదటి దశలో అర్థం కాదు. అందుకే మూత్రపిండాల సమస్యల లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

# భోజనం చేసిన తర్వాత లెమన్ వాటర్ తాగొచ్చా?



లెమన్ వాటర్ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఇతర సీజన్లతో పోల్చుకుంటే ఎండాకాలంలో ఈ లెమన్ వాటర్ ని ఎక్కువగా తాగడానికి ఇష్టపడుతూ ఉంటారు. అలాగే ఎండలు బాగా మండిపోతున్నప్పుడు శరీరం డిహైడ్రేట్ అయినప్పుడు, నీరసంగా అనిపించినప్పుడు ఈ లెమన్ వాటర్ ని ఎక్కువగా తాగుతూ ఉంటాం. అయితే ఎప్పుడైనా ఉదయాన్నే భోజనం చేసిన తర్వాత లెమన్ వాటర్ ని తాగారా. మరి అలా తాగితే ఏం జరుగుతుందో ఎలాంటి ఫలితాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. తిన్న వెంటనే నిమ్మరసం తాగితే మీ జీర్ణక్రియ బాగుంటుందట. నిమ్మరసం మీ జీర్ణక్రియ వేగాన్ని మెరుగుపరుస్తుందని, దీంతో మీకు జీర్ణ రసాలు, ఎంజైమ్‌ల ఉత్పత్తి పెరుగుతుందని, దీనివల్ల మీకు జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం తగ్గుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాగే నిమ్మకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర %జూఎ% స్థాయిని సమతుల్యం చేయడానికి బాగా సహాయపడుతుందట. అయితే తిన్న తర్వాత లెమన్ వాటర్ ను తాగితే గ్యాస్ట్రిక్ యాసిడ్ సమస్య తగ్గిపోతుందని చెబుతున్నారు. కాగా నిమ్మకాయలో విటమిన్ సి మెండుగా ఉంటుంది. ఇది మన రోగనిరోధక శక్తిని పెంచుతుందట. అలాగే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచే కొల్లాజెన్ ఉత్పత్తిని కూడా పెంచుతుందని చెబుతున్నారు. తిన్న తర్వాత లెమన్ వాటర్ ను తాగితే మీ చర్మం అందంగా మెరిసిపోతుందట. కాగా నిమ్మకాయలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో ఆక్సీకరణ నష్టం లేదా ఒత్తిడిని తగ్గిస్తుందట. అలాగే మనల్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఎంతగానో సహాయపడుతుందని చెబుతున్నారు. నిమ్మకాయ ఆమ్లంగా ఉన్నప్పటికీ ఇది గ్యాస్ ను తగ్గించడానికి బాగా సహాయపడుతుందట. నిమ్మకాయ వాటర్ గ్యాస్ట్రో ఇంటెస్టినల్ రిఫ్లక్స్ వ్యాధి నుంచి కూడా ఉపశమనాన్ని కలిగిస్తుందని చెబుతున్నారు.

# వెదురుతో చేసిన వస్తువులు చర్మాన్ని కాలుష్యం నుండి కాపాడగలవా..?



వెదురు చర్మ ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. వెదురుతో చేసిన బొగ్గు వల్ల వాయు కాలుష్యం వల్ల ముఖంపై వచ్చే రేణువులు అంటుకోకుండా ఉంటాయి. ఇది చర్మ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ మల్టీడిసిప్లినరీ రీసెర్చ్ అండ్ ప్రాక్టీస్ జర్నల్‌లో ప్రచురించబడిన ఈ అధ్యయనం వెదురు బొగ్గులో మెగ్నీషియం , కాల్షియం ఎసిటిక్ యాసిడ్ పుష్కలంగా ఉన్నాయని పేర్కొంది. దీనితో తయారు చేసిన ఏదైనా రకం లేదా ఫేస్ వాష్ చర్మ ఆరోగ్యానికి మంచిది. వెదురు బొగ్గు చర్మంపై ఉండే క్రిములను కూడా తొలగిస్తుందని పరిశోధనలో తేలింది. యాక్టివేటెడ్ వెదురు బొగ్గుతో తయారు చేసిన చార్‌కోల్ ఫేస్ వాష్ చర్మంలోని మురికిని తొలగించి చర్మాన్ని శుభ్రపరుస్తుందని డాక్టర్ సంచిత్ శర్మ చెప్పారు. ఇది చర్మాన్ని కాలుష్యం నుండి కూడా రక్షిస్తుంది. వెదురుతో చేసిన బొగ్గు సహాయంతో మీరు మేకప్‌ను సులభంగా తొలగించవచ్చు. జిమ్ లేదా వ్యాయామం తర్వాత సేకరించిన చెమట కూడా దాని సహాయంతో సులభంగా తొలగించబడుతుంది. మీ చర్మంపై మొటిమలు ఉంటే, వెదురు బొగ్గుతో చేసిన సబ్బు దాని చికిత్సలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వెదురు బొగ్గును చర్మంపై ఉపయోగించడం వల్ల చర్మాన్ని ఏళ్ల తరబడి మంచిగా ఉంచడంలో చాలా సహాయపడుతుందని పరిశోధనలో తేలింది. వెదురును పండించిన తర్వాత అధిక ఉష్ణోగ్రత వద్ద కర్బనీకరణం చెందుతుందని డాక్టర్ సంచిత్ వివరించారు. దీని నుండి బొగ్గును తయారు చేస్తారు. ఈ బొగ్గును అనేక రకాలుగా ఉపయోగిస్తారు. సోప్ , ఫేషియల్ వాష్ కూడా బొగ్గుతో తయారు చేస్తారు. వెదురు బొగ్గుతో తయారు చేయబడిన అనేక రకాల సబ్బులు ఆసియా , యూరోపియన్ మార్కెట్లలో అందుబాటులో ఉన్నాయి. బొగ్గుతో చేసిన వస్తువులు కాలుష్యం వల్ల వచ్చే వివిధ రకాల చర్మవ్యాధుల నుంచి కూడా రక్షిస్తాయంటున్నారు డాక్టర్ సంచిత్ శర్మ. వెదురుతో చేసిన బొగ్గును బ్లాక్ డైమండ్ అని కూడా అంటారు. బొగ్గును వెదురు ముక్కలు , మూలాల నుండి తయారుచేస్తారు, అయితే అటవీ చట్టాల కారణంగా దానిని పొందడం అంత సులభం కాదని డాక్టర్ సంచిత్ వివరించారు. అయితే వెదురు చెట్ల విషయంలో అలా కాదు. దీన్ని సాధించడంలో న్యాయపరమైన సమస్య లేదు. వెదురు, వేగంగా పెరుగుతున్న మొక్క, అనేక లక్షణాలను కలిగి ఉంది. వెదురు బొగ్గు పరారుణ కిరణాలను కూడా అడ్డుకుంటుంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA
State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794